నెం 1134
వివాహాది శుభకార్యములకు పట్టు చీరలకు
మెహర్ క్లాత్ షాప్
విజయవాడ-2

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 164

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
శరీరములోని అద్భుతము అంగ(దొక్క) మెదడుకు అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా — 1

విజయవాడ, బుధవారం 15-9-1965 THE ANDHRA PATRIKA MORNING * * 4 పుటలు : 8 పైసలు

పెషావర్, కోహాట్ లలో పాక్ విమానస్థావరాలపై అగ్నివర్షం

శత్రువిమాన శ్రేణులకు, విమానాలకు విపరీతనష్టం: నూనెగిడ్డంగులు ధ్వంసం



భారత సైనికులు లాహోర్ రంగంలో ముందుకువెళ్లుతుండగా ప్రజలు సంతోషంతో స్వాగతమిస్తున్న దృశ్యం.

సియాల్‌కోట రంగంలో మన సేనలకు మరికొన్ని విజయాలు : వాఘా విభాగంలో ఆత్మరక్షణకు పాక్ సేనలచే వంతెనకూల్చివేత

న్యూఢిల్లీ సెప్టెంబర్ 14:

భారత—పాకిస్తాన్ దేశాలమధ్య నేడు జరిగిన పోరాటంలో విమానాలు ప్రధానపాత్ర వహించాయి ఉభయదేశాల విమానదళాలు విస్తృతమైన ప్రాంతాలపై దాడులు జరిపాయి గత రెండు రోజుల భయానక పోరాటం అనంతరం రెండు దేశాల పదాతి దళాలు పునస్సంఘటిత మవుతున్నట్లు కనిపిస్తోంది.

కొంతకాలంగా అగ్ర విమాన స్థావరాలకు దూరంగా ఉంటూ తప్పించుకు తిరుగుతున్న పాకిస్తాన్ విమానాలను దెబ్బతీసేందుకు మన విమానాలు ప్రప్రథమంగా పెషావర్, కోహాట్ లపై దాడి జరిపాయి.

పాక్ విమానబలం ప్రధాన కార్యాలయం పెషావర్‌లో ఉన్నది. కోహాట్ కూడా వెనుకటి సరిహద్దు రాష్ట్రంలోనే ఉంది

అమెరికా కమ్యూనికేషన్ స్థావరంకూడా పెషావర్‌లోనే ఉంది. సోవియట్ యూనియన్ కూల్చివేసిన యు 2 గూఢచారి విమానం అక్కడినుంచే బయలుదేరి వెళ్లింది.

సియాల్‌కోట రంగంలో భీషణ సమరం కొనసాగుతున్నది. అక్కడి శత్రుసేనలకు విశేష నష్టం కలిగింది. మూడు పాక్ శతఘ్నులు ధ్వంసమైనవి. కమూర్ రంగంలో కూడా శత్రువుల టాంకులు నాలుగు ధ్వంసమైనవి. వాఘా రంగంలో ఒక వంతెనను పాక్ సేనలు కూల్చివేసినవి.

పాకిస్తానీలకు సర్గోధా విమానస్థావరం ఎఫ్— 104 శబ్దాధికవేగ విమానాలకు ప్రధాన స్థావరంగాను చక్లాలా (రావల్పిండి) విమాన స్థావరం వారి రవాణా విమానాలకు కేంద్రంగాను ఉండేవి. ఆ స్థావరాలు రెంటి పైన మన విమానాలు బాంబుల వర్షం కురిపించటంతో పాకిస్తాన్ ఇక ఫిగిలిఉన్న తన విమానాలను పెషావర్, కోహాట్‌వంటి మారుమూల స్థావరాలకు తరలించినట్లు తెలిసింది.

పెషావర్‌లోనూ, కోహాట్‌లోను కూడా విమాన బల నిర్మాణాలకు, ఇంధనపు గిడ్డంగులకూ, విమానాలకు చెప్పుకోతగ్గ నష్టం వాటిల్లింది.

గుర్తు తెలియని మరొక పాకిస్తానీ విమానస్థావరంపై జరిగిన దాడిలో మూడు శత్రు విమానాలు ధ్వంసం అయినట్లు తెలుస్తోంది.

నాలుగు జి. ఎ. ఎఫ్. హంటర్ విమానాలు లాహోర్ రంగంలోని, కమూర్ విభాగంపై నేటిఉదయం దాడి చేసి, శతఘ్ని వేదికలను ధ్వంసం చేశాయి. కేంద్రీకరించబడిన శత్రు సైన్యాల పై బాంబులు గుప్పించాయి. 40 నుంచి 50 వాహనాలు తగుల బడి పోయేట్లు చేశాయి.

మన విమాన దళాలు, పదాతి దళాలకు బాగా అండగా ఉండగా పని చేశాయని, పశ్చిమ పాకిస్తాన్‌లో కేంద్రీకరించబడిన శత్రు సైన్యాల పైన, విమాన స్థావరాల పైన దెబ్బ తీశాయని రక్షణ సామగ్రుల ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ఈ వేళ లోక్‌సభలో చెప్పారు.

శత్రువు విమానయుద్ధానికి దూరంగా ఉంటూ, దొంగచాటుగా విమాన స్థావరాల పైనే కాక, సివిలియన్ నిర్మాణాలపైనకూడా దాడులు చేశాడు. పోరాటాన్ని తూర్పురంగానికి విస్తరింపజేయరాదని భారత దేశం ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ, పాకిస్తాన్ తూర్పురంగానికి కూడా యుద్ధ జ్వాలలను విస్తరింపజేస్తూ, బాగ్‌డోగ్రా, బారక్ పూర్ (కలకత్తా) విమాన స్థావరాల పై దాడులు జరిపింది. పాక్‌విమానాలు త్రిపుర రాజధాని అయిన అగర్తలా పౌరవిమానాశ్రయం మీద కూడా దాడి జరిపాయి.

నిన్న సాయంత్రం శ్రీ నగర్ పై దాడి చేసిన పాకిస్తానీ విమానం సమితికి చెందిన మరొక విమానాన్ని దెబ్బతీసింది. వారం రోజుల క్రితం పాకిస్తానీలు ధ్వంసం చేసిన విమానం స్థానే సమితి దీనిని పంపింది. బి— 57 బాంబర్లు విచక్షణారహితంగా 12 బాంబులను ప్రయోగించాయి.

పాకిస్తాన్ విమానాలు అదంపూర్, భటిండా, తదితర పట్టణాలమీదకూడా దాడి చేశాయి. పాకిస్తానీ పైలట్‌లకు బొత్తిగా నేర్పరితనం లేదనీ, వారు ప్రయోగించిన బాంబులు అక్కడ్కడ కొన్ని మైళ్లకు దూరంగా పడుతున్నాయనీ ఇతర పట్టణాలనుంచి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

భూమి మీద మన దళాలు వ్యూహరీతిలో ప్రాధాన్యం కల మరికొన్ని లక్ష్యాలను సాధిస్తున్నాయి. మన దళాలను వాటి స్థావరాలనుంచి త్రిప్పి కొట్టటానికి పాకిస్తానీలు చేస్తున్న ప్రయత్నాలు విఫల

(మిగతా 2 వ పేజీలో)

ఇంఫాల్‌పై గుర్తు తెలియనివిమానాలు

ఇంఫాల్, సెప్టెంబర్ 14—ఇంఫాల్ నగర గగనతలాన, గుర్తు తెలియని రెండు విమానాలు గోచరం కావటంతో, విమాన దాడి సంకేతం యివ్వబడింది.

పదిహేను నిముషాల తర్వాత అంతా సమంగా వున్నట్లు తెలిపే సంకేతం యివ్వబడింది.

బారక్ పూర్ విమాన స్థావరంపై పాక్ దాడి

మన దళాలచే ఒక శత్రువిమానం కూల్చివేత

కలకత్తా, సెప్టెంబర్ 14: నేటి ఉదయం 8—14 గంటలకు బారక్‌పూర్ విమాన స్థావరంపై పాకిస్తానీ బాంబర్లు దాడి జరిపినవి.

శత్రు విమానాలు చూచిన వెంటనే మన విమాన విధ్వంసక శతఘ్ని కాల్పులు జరిపి ఆ విమానాలను తరిమి వేసింది.

ఒక సాబర్ జెట్ విమానాన్ని మన దళాలు కూల్చివేశాయి.

నిన్న సాయంకాలం 7—30 గంటలకు శత్రు విమానం ఒకటి బికనీర్ వద్ద కనుపడింది.

కలకత్తా నగరం, పారిశ్రామిక ప్రాంతాలలో విమానదాడి హెచ్చరికలు చేసిన అనంతరం కొంత సేపటికి బారక్‌పూర్ విమాన స్థావరంపై శత్రు విమానాలు దాడిచేసినవి.

మన విమాన విధ్వంసక శతఘ్నులు ఒక పాకిస్తాన్ శాబర్‌జట్ విమానాన్ని కూల్చివేసినవి. విమానాశ్రయంలో ఉన్న మన విమానాలు రెండు కొద్దిగా దెబ్బతిన్నవి.

ఉదయం 9—40 గంటలకు శత్రువుకు చెందిన శాబర్‌జట్ విమానాలు ఈ విమానాశ్రయంపై మరొకసారి దాడి చేయడానికి యత్నించినవి. అవి బాంబులు చేయడానికి ముందు మన ఫైటర్ విమానాలు తరిమికొట్టినవి.

అగర్తలాపై దాడికి పాక్ విమానాల యత్నం

అగర్తలా, సెప్టెంబర్ 14: నేటి ఉదయం పది గంటలకు అగర్తలా విమానాశ్రయంపై దాడి చేయడానికి నాలుగు పాకిస్తానీ శాబర్ జెట్ విమానాలు యత్నించినవి.

మన విమాన విధ్వంసక శతఘ్నులు వెంటనే శత్రు విమానాలను తరిమి కొట్టినవి.

శ్రీనగర్‌పై దాడికి పాక్ విఫలయత్నం

శ్రీనగర్, సెప్టెంబర్ 14:

శ్రీనగర్‌పై దాడి చేయడానికి ఏడు పాకిస్తానీ విమానాలు నేటి తెల్లవారు ఝామున 2—10 గంటలకు తిరిగి ప్రయత్నించాయి. మన విమాన విధ్వంసక శతఘ్నులు వెంటనే శత్రు విమానాలను తరిమివేశాయి.

ప్రాణ నష్టం గాని, ఆస్తి నష్టం గాని సంభవించినట్లు సమాచారమేమీ అందలేదు.

నిన్న సాయంత్రం పాకిస్తానీ బి—57 విమానాలు, ఫైటర్ విమానాలు తోడు రాగా శ్రీనగర్‌పై విచక్షణారహితంగా కొన్ని బాంబులు వేశాయి. అయితే ప్రాణ నష్టగాని నష్టమేమీ సంభవించ లేదని తెలిసింది.

థాంట్ చర్చల ఫలితం నేడే వెల్లడి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 14.

భారతి ప్రభుత్వంతో సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ సెరపిం దౌత్య చర్చల తుది ఫలితం రేపు ఉదయం తెలియగలదని భావిస్తున్నారు

నేడు థాంట్‌ను ప్రధాని శాస్త్రి కల్సున్నారు. వారిరువురి చర్చలు 35 నిమిషాలు జరిగాయి. ప్రధానమంత్రికి శ్రీ థాంట్ యిచ్చే సందేశం రేపు ఉదయం తొమ్మిది గంటలకు అందవచ్చునని అధికార ప్రతినిధి ఒకరు ప్రకటించారు. శ్రీ శాస్త్రి థాంట్‌ల సమావేశం నేటి సాయంకాలం 6.30 గంటకు జరిగింది. ఈ సందర్భంలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌కూడా అక్కడ ఉన్నారు.

నేటి సాయంకాలం థాంట్‌ను కలుసుకునేముందు శ్రీ శాస్త్రి తన సహచరులను, ప్రతిపక్ష నాయకులను కూడా కలుసుకుని చర్చలు జరిపారు.

'యుద్ధవిరమణపై నిర్ణయం ఏదీలేదు'

రాజ్యసభలో టి. టి. కె. స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:

భారత పాకిస్తాన్ సంఘర్షణలో యుద్ధ విరమణకు సమితి కార్యదర్శి చేసిన ప్రతిపాదనలకు సంబంధించి ఇంతవరకు ఇదమిద్ధంగా ఏదీ తేలలేదని రాజ్య సభలో నేడు ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి హామీ ఇచ్చారు.

నేటి సాయంకాలం 6—30 గంటలకు యుద్ధాన్ని నిరమించాలని భారత, పాకిస్తాన్ దేశాలకు సమితి కార్యదర్శి ప్రతిపాదించారని ప్రశ్నించగా, ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి ధృవపరచనూలేదు, ఖండించనూలేదు.

సమితి కార్యదర్శి పై విధంగా సూచించినట్లు ఒక పత్రికలో వెలువడిన వార్తను రాజ్యసభలోని అన్ని పక్షాల సభ్యులు ప్రస్తావించి, ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం ఖరారు నిర్ణయం తీసికొనే ముందు పార్లమెంటుతోను, అన్ని పక్షాల నాయకులతోను సంప్రతించాలని వారు కోరారు.

శ్రీ కృష్ణమాచారి ఇలా అన్నారు: "చాలా సున్నితమైన సమస్యపై రాయబారం జరిపేందుకు సమితి కార్యదర్శి భారతదేశం వచ్చారు. సమితి కార్యదర్శి పట్ల మనకు గౌరవ భావం ఉంది. ప్రభుత్వం తన అభిప్రాయాలను ఆయనకు తెలియజేస్తుంది. గౌరవ సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను పరిశీలనకు ప్రభుత్వం తీసికొంటుంది. కాని ఇంతవరకు స్పష్టమైన, నిర్దిష్టమైన విషయం ఏదీ జరగలేదు. ఆ దశ వచ్చిందని నేను అనుకొనడం లేదు."

సమితి కార్యదర్శి సర్వటనకు సంబంధించిన ఏ విషయాన్నీ సభవారు ప్రస్తుతం చర్చించరాదని శ్రీ కృష్ణమాచారి వాదించారు. దీనిని గురించి చర్చించక పోవడం దేశానికి, మనకు, సమితితో మన సంబంధాలకు శ్రేయస్కరం అన్నారాయన.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం వార్తా పత్రికల్లో ప్రచురించిన యుద్ధ విరమణ ప్రతిపాదనను శ్రీ ఎ. బి. వాజపాయీ (జనసంఘం) ప్రభుత్వ దృష్టికి తెస్తూ, ప్రభుత్వం ఏదైనా నిర్ణయానికి వస్తే, సమితి కార్యదర్శికి ఖరారు సమాధానం ఇచ్చే ముందు దానిని పార్లమెంటుకు తెలియ జేయాలని కోరారు.

ఏవిధమైన యుద్ధ విరమణకైనా అంగీకరించడానికి ముందు పార్లమెంటును, ప్రతి పక్షాలను సంప్రదించాలని ఆయన అన్నారు.

యుద్ధ విరమణకు తమ మాత్రమే ప్రతిపాదనలపై పాకిస్తాన్ విదేశాంగ మంత్రి నిన్న చేసిన ప్రకటనను శ్రీ వాజపాయీ ప్రస్తావించి, ఆ సూత్రాలలో ఒకటి జనవాక్య సేకరణ అనీ, ఇది లేకుండా యుద్ధ విరమణకు తాము అంగీకరించేదిలేదనీ, దీనిని గురించి సంప్రతింపులకు కూడా అవకాశం లేదనీ శ్రీ భుట్టో చెప్పారనీ, ఈ ప్రకటన దృష్ట్యా ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకున్నదనీ అడిగారు.

థాంట్ సూచన

కొన్ని పత్రికలలో వార్త : శ్రీ సందా ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14 : భారత, పాకిస్తాన్‌లు నేటి (మంగళవారం) సాయంకాలం 6—30 గంటల నుంచి యుద్ధాన్ని విరమించాలని సమితి ప్రధాన కార్యదర్శి ప్రతిపాదన చేశారని కొన్ని పత్రికలలో పడిన వార్త "పూర్తిగా తప్పు" అని దేశీయాంగ మంత్రి శ్రీ సందా ప్రకటించారు.

పరిపాలక సంఘాల ఎన్నికలు వాయిదా

—రాష్ట్ర గవర్నర్ చే ఆర్డినెన్స్ జారీ

హైదరాబాద్, సెప్టెంబర్ 14:

ఆంధ్రప్రదేశ్ లోని పురపాలక సంఘాల ఎన్నికలను వాయిదావేస్తూ, ప్రస్తుత సంఘాల పదవీ కాలాన్ని బాడిగిస్తూ, రాష్ట్రగవర్నర్ నేడు ఆర్డినెన్స్ జారీచేశారు.

దేశరక్షణ ప్రయత్నాలనుంచి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లకుండా ఉండేందుకు గాను, ఎన్నికలను వాయిదా వేయటం జరిగింది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, సెప్టెంబర్ 14:

పారంభం ధర	29.68
ముగింపుధర	

లాహోర్‌లోని అమెరికన్ల తరలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: లాహోర్‌లో ఉండిపోయిన 600 మంది అమెరికన్ జాతీయులను అక్కడినుంచి తరలించవలసిందిగా, టెహరాన్‌లో ఉన్న ఆరు 'సి. 130' విమానాలకు వాషింగ్టన్ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ విమానాలు రేపు లాహోర్ విమానాశ్రయానికి చేరుకుంటాయి. విమానాలు దిగటానికి వీలు కల్పించవలసిందిగా, అమెరికన్ అధికారులు భారత్‌ను కోరారు. భారత ప్రభుత్వం అందుకు అంగీకరించింది.

వివిధ యుద్ధరంగాల్లో మన సేనల విజయాలు

—లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : వివిధ యుద్ధరంగాలలో, భారతసేనలు సాధించిన మహావిజయాలను, ఆయుధోత్పత్తిశాఖ సహాయ మంత్రి శ్రీ ఎం. ఎ. థామస్ నేటి సాయంత్రం లోక్‌సభలో వివరించారు.

1. జమ్మూ—సియాల్‌కోట్ రంగం : స్థూలంగా చెప్పాలంటే, మనదళాలు విజయాలు సాధిస్తూనే వున్నవి. శత్రువు తీవ్రంగా ప్రతిఘటించి, పొచ్చుగా ఆయుధాలను వినియోగించినా, మనదళాలు వారిని, వారి ఆయుధాలను విశేషంగా నష్టం కలిగించాయి. మన స్థావరాల నుంచి మన దళాలను తొలగించేందుకు పాకిస్తాన్ దళాలు చేసిన ప్రయత్నాలన్నీ త్రిప్పికొట్టబడినాయి. మన దళాలు కొంత పురోగమనం కూడా సాధించాయి.

జపురియన్‌రంగం : శత్రువుతో మన దళాలు తిరిగి తలపడ్డాయి. కొన్ని పాక్ టాంకులు ధ్వంసమైనాయి.

లాహౌర్‌రంగం : మన దళాలు స్థిరంగా నిలబడి, పాక్ ప్రతిదాడులను త్రిప్పికొట్టాయి.

కామూర్‌రంగం : రెండురోజులపాటు భీషణమైన పోరాటం జరిగింది. ఈ పోరాటంలో

(మిగతా 2 వ పేజీలో)

క్షతగాత్రులైన జవాన్‌లను రాష్ట్రపతి పరామర్శ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 14

క్షతగాత్రులైన భారత్ సైనికులను నేడు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పరామర్శ చేశారు ఆయనవారితో పాటు ఒక గంట గడిపారు.

నేడు ఆయన కంటోన్‌మెంట్‌లోని మిలిటరీ ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రి సందర్శించారు. పాక్ దురాక్రమణదారు లెదుర్కొనే పోరాటంలో గాయపడ్డ భారత సైనికులు యిక్కడ కోలుకొంటున్నారు.

రాష్ట్రపతి వార్డులలోకివెళ్లి, జవాన్‌లను పలకరించారు. ఈ రెండు ఆసుపత్రులకు రాష్ట్రపతి చెరి నెయ్యిరూపాయలు విరాళ మిచ్చారు.



ప్రత్యేకతతో చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 633 TL Greens' Advtg.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ పంచమి

1965 సం. సెప్టెంబరు 15 బుధవారం బుధ॥ పంచమి: ఉ. 6—12; పంచమి తె. 5—50. భరణి; రా. 1—24 వర్జ్యం: ప. 10—40 మొదలు 12—27 వరకు.

1965 సం. సెప్టెంబరు 16 గురువారం గురు॥ షష్ఠి: తె. 4—50; కృత్తిక; రా. 1—18 వర్జ్యం: ప. 1—19 మొదలు 2—54 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియమును తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముంకెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద శు॥ పంచమి బుధవారం

అగ్రరాజ్యాల హెచ్చరికలు

భారత పాకిస్తాన్‌ల సంగ్రామం అగ్రరాజ్యాలకు పెద్ద ఆందోళనను కలిగిస్తున్నది. ఈ యుద్ధం ఎంత త్వరగా ముగిస్తే అంత మంచిదని కూడా వారు భావిస్తున్నారు. ఇందుకు కారణం ఉంది పూర్వం అమెరికా, రష్యాలమధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగితే, ఇప్పుడు చైనా ఒక్కటి అమెరికా రష్యాలమీద ప్రచ్ఛన్నంగా యుద్ధం సాగిస్తున్నది. ప్రచ్ఛన్నంగా ఉండవలసిన యుద్ధం అగ్నిపర్వతం పగిలినట్లు పగులుతున్నది. ఇందులో చైనా, ఇండోనీసియా పెద్ద అండ. ఇప్పుడు పాకిస్తాన్ కూడా గాని ఇటు రష్యాతో గాని సంబంధంలేని రాజ్యాలు నిజానికి ఇప్పుడు జరుగుతున్న భారత్ పాకిస్తాన్ సంగ్రామంలో తటస్థముగా ఉండవలసిన రాజ్యాలు కూడా ఇప్పుడు ఈ యుద్ధాన్ని ప్రజ్వలింపచేయడానికి ముందుకు వస్తున్నవి ఇరాన్, టర్కీలు ఇంటువంటి రాజ్యాలు.

ఇందులో ఇరాన్, టర్కీలతో భారతదేశానికి ఏరకమైన తగాదా లేదు. పాకిస్తాన్‌తో, సెంటోతో మిగిలిన ఇతరమైన సైనిక ఒప్పందం కూడా ఉన్నట్లు తోచదు. అయితే ఇప్పుడు ఈ రెండు రాజ్యాలు పాకిస్తాన్ కలసి సాంస్కృతికి, ఆర్థిక, వ్యవహారాల విషయమై ఒకప్పుడు కుదుర్చుకున్న ఏర్పాట్లలో ఈ పరస్పర సైనిక సహాయం కూడా ఒక అంశమే మామూలినిలను మానిందవలసి వస్తున్నది.

ఇప్పుడు ఇట్లా ఒక నాలుగు రాజ్యాలు ఈ యుద్ధాన్ని ప్రోత్సహించడానికి ముందుకు రావడంవూసి అగ్రరాజ్యాలు ఆందోళన చెందడానికి కారణం ఏర్పడుతున్నది అయితే ఇక్కడ భారతదేశం దోషం ఏమీ లేదు. భారతదేశానికి యుద్ధాన్ని విస్తరింపచెయ్యాలన్న కోరిక లేదు. తనమీద దాడులను సాగించడానికి పాకిస్తాన్ వినియోగిస్తున్న స్థావరాలను దెబ్బ తియ్యటమే పాక్ దురాక్రమణనుంచి ఆత్మరక్షణకు అవసరమైన చర్యలను అవలంబించి నిర్వహించటమే ఇక్కడి భారతదేశం లక్ష్యం ఈ లక్ష్యం పరిమితమైంది పార్లమెంటులో ఈ విషయం ప్రధాని శ్రీ శాస్త్రి, రక్షణ మంత్రి శ్రీ చవాన్ స్పష్టంగా తెలిపివున్నారు అంతేగాక కాశ్మీర్ విషయంలో శ్రీ శాస్త్రి పాకిస్తానీయులతో జరిపిన చర్చలు దాటుకు పెట్టుకోలేదు సెప్టెంబర్ 3 వ తారీఖున రేడియో ప్రసంగంలో శ్రీ శాస్త్రి శాంతియుతమైన పరిస్థితులు ఏర్పడితే కాశ్మీర్‌ను గురించి "సలక్షణమైన చర్చలు' జరుపుకోవచ్చునని అన్నారు.

ఇన్ని కారణాలు చేత భారత్‌కు పాకిస్తాన్‌తో యుద్ధ విస్తరణ వాంఛ ఏమాత్రము లేదని స్పష్టమవుతున్నది. భారత్‌కు ఆ వాంఛ లేకపోయినంతమాత్రాన చాలదు పాకిస్తాన్‌ను రెచ్చగొడుతున్న చైనా, ఇండోనీసియా మొదలైన రాజ్యాలకు కూడా ఉండాలి అయితే చైనాకు యుద్ధ నివారణ వాంఛ అన్నది కలుగుటం కష్టం. ఎందుచేతనంటే ప్రపంచంలో ఇంతవరకు రెండు మూడు సార్లు యుద్ధాన్ని తెచ్చిపెట్టాలని రష్యా, అమెరికాలను ఎదురు బొదురు నిలపాలని చైనా ప్రయత్నం చేసిఉంది క్యూబా ఒకటి, వియత్నాం ఒకటి ఇందుకు ఉదాహరణం ఇప్పుడు భారత్, పాక్ యుద్ధం కూడా చైనాకు ఇందుకుగాను ఉపయోగ పడుతున్నది

ఈ యుద్ధం త్వరగా ముగిసి యథాగతి, భారత, పాకిస్తాన్‌ల సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడంగాని చైనాకు ఇష్టం లేదు. అందుకే ఈ యుద్ధాన్ని, అంగా భారత్‌తో పాకిస్తాన్ సాగిస్తున్న యుద్ధాన్ని "ధర్మయుద్ధం' చైనా అభివర్ణిస్తున్నది. ఇండోనీసియా వంటి రాజ్యాలను ఈ యుద్ధములో తలదూర్చేట్లు ప్రోత్సహిస్తున్నది అనగా ఈ యుద్ధ జ్వాలలు ఆగ్నేయాసియా అంతటా అల్లుకు పోవాలని అగ్రరాజ్యాలు ఇరుకున పడాలని చైనా ఎత్తు

అందుకే అగ్రరాజ్యాలు ఇప్పుడు గట్టిగా హెచ్చరికలు చేస్తున్నాయి అమెరికా విదేశాంగమంత్రి పేరు పెట్టి చైనాను హెచ్చరించారు. పేరు పెట్టకుండా చైనా ఇండోనీసియాలను రష్యా హెచ్చరించింది ఇండోనీసియాను హెచ్చరించవలసిన అవసరం రష్యాకు ఉంది ఇండోనీసియాకు రష్యా కుతుకుల బంటి అయుధాలు, విమానాలు, యుద్ధ నౌకలు, జలాంతర్గాములు సప్లయి చేసింది. ఆ ఇండోనీసియా భారత, పాకిస్తాన్ యుద్ధంలో తలదూర్చడానికి ఇప్పుడు యత్నిస్తున్నది. ఈ అయుధాలు ఎందుకు రష్యా సమకూర్చిందో ఆ ప్రయోజనం వృథా అయిపోయింది పైగా చైనాకంటే ముందుగానే ఇండోనీసియా కిమ్యూనిస్టుపార్టీ భారత్ పై ధ్వజం ఎత్తింది ఇట్లా ఆగ్నేయాసియాలో రష్యా విధానం భగ్నమై పోయింది అందుకే ఇప్పుడు రష్యా ఈ హెచ్చరికను చేయవలసి వచ్చింది

ఈ రాజ్యాలు ఈ హెచ్చరికలను పాటిస్తాయా? పాటించని ఎడంలో ఏ అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా ఈ రాజ్యాలు ఆలోచించుకోవలసిఉంది భారత ప్రభుత్వం శాంతికి ఎప్పుడూ సిద్ధమే ఆ శాంతి గౌరవ ప్రదమైంది, సమాదరహితమైంది అయి వుండాలి

పాకిస్తాన్‌వలన భారత్‌కు ఏరకమైన బెడద తటస్థం కాని విధంగా ఉండాలి ఇక్కడి యుద్ధానికి కాలుదువ్వుతున్నది, యుద్ధంలో సర్వఅంతర్జాతీయ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్నది, యుద్ధాన్ని విస్తరించడానికి చూస్తున్నదీ పాకిస్తాన్ అందువలన అగ్రరాజ్యాలు ముందు ఆ దేశానికి కనువిప్పు కలిగేట్లు చెయ్యాలి నిషేధం ఉదయించేట్లు చూడాలి. అది వారి బాధ్యత.

పెషావర్‌పై దాడి

(1 వ పేజీ తరువాయి)

వెళ్లాయి.

లాహూర్ రంగంలో, భారత దళాలు, తమ స్థానాలు సుస్థిరం చేసుకుని, పాక్ ప్రతిదాడులు జరిగిన చోటనల్లా వాటిని భగ్నం చేశాయి. ఈ కార్యక్రమంలో శత్రువుకు అపార నష్టం కలిగింది. భారత దళాలు పురోగమనాన్ని నిన్న నిలువరించటంలో విసుగెత్తిన పాకిస్తానీయులు, ఖగారీ కాలువ వైపు వంతెనలు ప్రేల్చివేస్తున్నారు. ఈ కాలువ లాహూర్‌కు అరుమైళ్ల దూరంలో ఉంది.

కసూర్ రంగంలో గత రెండురోజులుగా జరిగిన భీషణ సంగ్రామంలో, ముందుకు చొచ్చుకు రావటానికి శత్రువు చేసిన ప్రయత్నాలు భగ్నం చెయ్యబడ్డాయి.

కార్గిల్ రంగం: సెప్టెంబరు 12 వ తేదీన కార్గిల్‌కు వాయవ్యంగా ఒక చోట జరిగిన సంఘర్షణలో 9 మంది పాక్ సైనికులు హతులైనారు. కొంతమంది గాయపడ్డారు. భారత సైనిక గస్తీ దళం, పాక్ మందుగుండు సామాను భూమిలో పాతటం చూశారు. వారిని మన దళాలు సవాలు చేసి ఎదుర్కొన్నాయి. కొంత పోరాటం జరిగిన పిదప, పోరులో హతమైన లొమ్మిదిమంది మృతదేహాలను వదలిపెట్టి, గాయపడ్డవారిని లాగుకుంటూ, పాక్ సైన్యం యుద్ధ విరమణ రేఖ ఆవలకు తిరోగమించాయి.

తూర్పు రంగం: కూచ్ బిహార్‌లోని గిటాల్డాహా ప్రాంతంలో వున్న మన చౌకీలపై పాకిస్తానీలు మరణ తుపాకులతోనూ, శతఘ్నులతోనూ సెప్టెంబరు 12 వ తేదీ అర్ధరాత్రి కాల్పులు జరుపగా, మన దళాలు తిరిగి కాల్పులు జరిపాయి.

అదే ప్రాంతంలో, మన భూభాగంలోనికి ఒక శత్రు గస్తీ దళం అదే రాత్రి చొచ్చుకు రాయత్నించింది. తేలికరకం మరణపాకులతో మన దళాలు కాల్పులు చేశాయి. వెనక్కి తగ్గిన అక్రమ ప్రవేశకులు, కొన్ని మృతదేహాలను మోసుకు పోతూండడం కనిపించింది.

భారత వైమానికదళానికి చెందిన నాలుగు హంటర్ విమానాలు, కాశ్మీర్ రంగంలో నేటి ఉదయం దాడిచేసి, శతఘ్ని స్థావరాలను ధ్వంసంచేసి, శత్రుసేనలపై దెబ్బతీసి, సలక్షణంగా యాభైదాకా శకటాలు తగలబెట్టాయి.

నిన్న గురుదాస్‌పూర్‌పై పాకిస్తాన్ జరిపిన దాడిలో, ఒక శత్రువిమానం కూల్చివేయబడింది. అల్లావుద్దీన్ అహమద్ అనే ఆ విమానం చోదకుడు, విమానంలోనుంచి దూకివేశాడు. అది చూసిన గ్రామస్థులు అతడ్ని పట్టుకోవటానికి పరుగెత్తారు. అతడు దూకినచోటుకు వారు వెళ్లేసరికి అతడు చచ్చిపడివున్నాడు.

గూడ్సు రైలుపై దాడి

అల్లావుద్దీన్ అహమద్ మృతదేహాన్ని గ్రామస్థులు సైనికాధికారులకు అప్పజెప్పారు. పాక్ విమానాలు, అంతకుముందు ఒక గూడ్సురైలుమీద దాడిచేశాయి. మన రైలులోని రెండు మూడు బోగీలు దెబ్బతిన్నాయి.

గ్రామస్థులు, గూడ్సు రైలును ఆపివేసినచోటుకు పరుగెత్తారు. పాక్ దాడికి గురిఅయిన బోగీలను, రైలునుంచి విడదీసి, వాటిని అవతలకు నెట్టేశారు. గ్రామస్థుల ఈ సమయస్ఫూర్తి, సాహసాల కారణంగా మిగతా రైలుపెట్టెలు రక్షింపబడ్డాయి.

సమితి విమానానికి స్వల్ప దెబ్బలు

వారం రోజులక్రితం పాకిస్తాన్ విమాన దాడిలో దెబ్బతిన్న సమితి విమానంస్థానే పంపబడిన విమానంకూడా, గతసాయంత్రం శ్రీనగర్‌పై పాక్‌విమానాలు వేసిన బాంబుల తునకల తాకిడికి గురిఅయింది.

ఈ కారణంగా, సమితి విమానం ఢిల్లీ బయలుదేరటం రెండు గంటలు ఆలస్యమైంది. కనుచూపుదూరంలో శత్రువిమానాలు కనిపించటంవల్ల విమానదాడి సంకేతం యివ్వటం వలన విమానం బయలుదేరటం మరింత ఆలస్యమైంది.

పాకిస్తాన్ విమానాలు, ఈ ఉదయం కలకత్తా సమీపంలోని బారక్‌పూర్‌మీద దాడిచేశాయిగాని, వెంటనే తరిమికొట్టబడ్డాయి. నష్టమేమీ కలగలేదు.

త్రిపురలోని అగర్తాలాదగ్గర పౌర విమానాశ్రయంపై నాలుగు శత్రువిమానాలు దాడిచేశాయి. కొందరు పౌరులు మరణించారు.

యూరీ పూంచ్ రంగంలో

యూరీ — పూంచ్ సంపును కలిపివేయటం పూర్తిచేసి, యింకా గుప్తస్థలాల్లో దాగివుండగల శత్రుమూకలను మన దళాలు తుడిచివేయటం సాగిస్తున్నారు. తుడిచివేత కార్యక్రమంలో, మన దళాలు సెప్టెంబరు 12 న పూంచ్‌కు ఉత్తరంగా వున్న మూడు ముఖ్యపర్వత సానువులను ఆక్రమించుకున్నారు. అందులో ఒకచోట, మన దళాలు పాకిస్తానీలు పారిపోతూ వదలిపెట్టిపోయిన మూడుటన్నుల ఆహార పదార్థాలను, భాకీ యూనిఫారంలను స్వాధీనం చేసుకున్నారు.

హాజీపీర్‌కనుమకు మూడుమైళ్ల ఆగ్నేయంగావున్న పాక్‌చాకీ 'బియారత్'ను మన దళాలు ఆక్రమించుకున్నవని, ఆలస్యంగా అందిన వార్తలు తెలుపుతున్నాయి. ప్రతిఘటన కూడా లేకుండా పాకిస్తానీలు పారిపోయారు.

కసూర్ రంగంలో పాక్‌కు విశేష నష్టం

అగ్రస్థావరాలకు భారతదళాల పురోగమనం: శత్రుసేనల మనోస్థైర్యం సడలిన పరిస్థితి

లాహూర్ రంగంలో ఒక ప్రాంతం, సెప్టెంబర్ 14 :

కసూర్ రంగంలో శత్రుసేనలకు విశేష నష్టం కలిగించిన తర్వాత ఇప్పుడు భారతీయ దళాలు పాకిస్తాన్ సేనలను మరింత వెనుకకు నెట్టి అగ్రస్థావరాలకు పురోగమిస్తున్నవని పి టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

శత్రువులు భీతావహులై పోయారనడంలో ఎట్టి సందేహం లేదు. పెద్ద సంఖ్యలో టాంకులు ధ్వంసం కావడం, లేక భారత సేనల వశం కావడం, పలువురు వున్నత పాక్ సైన్యాధికారులను కోల్పోవడం పాకిస్తానీ దళాల మనోనిబ్బరాన్ని సడలించి వేసింది.

ఈ రంగంలో సెప్టెంబరు 8వ తేదీ నుంచి ఆరంభమైన మూడు రోజుల భీషణ సమరంలో గుడ్డిగా ముందుకు తోసుకు వచ్చిన శత్రు సేనలు దాదాపు 50 టాంకులను కోల్పోయింది.

ఈ విధంగా తమకు పెద్ద ఎత్తున నష్టం కలగడంతో శత్రువు మిగిలిన తన సేనలను రక్షించుకోవాలని కాని, లేదా మరొకచోట నుంచి పోరాటం సల్పడానికై ఇక్కడనుంచి ఉపసంహరించుకోవడానికి కాని యత్నిస్తున్నాడు. అయితే గత ఆదివారంనాడు సాయంకాలం పత్రికా విలేఖరుల బృందం ఈ రంగానికి వెళ్లినప్పుడు కొత్తగా మళ్ళీ పోరు ఆరంభమైంది.

సెప్టెంబర్ 6 వ తేదీ రాత్రి ఈ రంగంలో పాకిస్తాన్ పెద్ద ఎత్తున సేనలను సమీకరించి కాల్పులు ప్రారంభించింది. శత్రువు ముందుకు రాకుండా భారతీయ దళాలు తమ స్థావరాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకున్నవి.

ఈ రంగంలో చాలా ముందుకు చొచ్చుకుని రావాలన్నది శత్రువు పథకం. కాని ఆంక్యం కాకుండా మొదట్లోనే ఈ పథకాన్ని త్రుంచివేయడం జరిగింది. పాకిస్తానీ దళాలు వచ్చేటప్పటికి మన సేనలు భూమిలో పాతిపెట్టిన మందు గుండు సామగ్రిని, ఆయుధ సామగ్రిని త్రవ్వి తీసి వేశారు.

సెప్టెంబర్ 7 వ తేదీన శత్రువులు మొదటి సారి దాడి జరిపినా, వాస్తవానికి గట్టి దాడి ఆ మరునాడు ప్రారంభమైంది. తమ పాటన్ టాంకులతో, పదాతిదళంతో పాకిస్తాన్ పెద్ద ఎత్తున దాడి జరిపింది. వాని వారు చేరువకు రాకుండా త్రిప్పి కొట్టడం జరిగింది. రెండవరోజు పోరాటంలో 22 పాటన్‌టాంకులు ధ్వంసమైనవి. పాకిస్తానీ దళాలకు చెందిన భారీరకం, మధ్యరకం టాంకులు కూడా నష్టమైనవి నాలుగు.

సెప్టెంబర్ 9 వ తేదీన— జరిగిన పోరాటం చాల తీవ్రమైనది. శత్రువు మళ్లీ ముందుకు రావాలని యత్నించి విఫలులయ్యారు. సెప్టెంబర్ 10 వ తేదీన మన విమానాలు శత్రు టాంకుల పై గుండ్లవర్షం కురిపించడంతో పోరు పతాకస్థాయి చేరుకుని శత్రువు వెనుకకు తగ్గవలసి వచ్చింది.

పాకిస్తాన్ బ్రిగేడియర్ ఛాలి పై గాయం తగిలి చచ్చి పడిఉండగా మన సైనికులు చూశారు. ఒకరి మృత దేహాన్ని (బహుశా మేజర్‌జనరల్ దేహాన్ని) పాకిస్తాన్ సైనికులు తీసుకుని పోవడం కూడా కనపడింది.

పాక్ బ్రిగేడియర్ మృతదేహానికి సైనిక లాంచనాలతో భారత భూభాగంలో అంత్యక్రియలు నిర్వహించారు.

—:o:—

సియాల్‌కోట రంగంలో మన సేనల ధాటి

సియాల్‌కోట రంగం, సెప్టెంబర్ 14 : గత ఆదివారంనాటి భయానక పోరాటంలో భారత్ ధాటికి తట్టుకోలేని పాకిస్తాన్ ఒక్కరోజులో 52 టాంకులు కోల్పోయింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ఫీల్డ్‌మార్షల్ రోమెల్ ఆధ్వర్యంలో మాత్రమే యిట్టి చారిత్రాత్మకమైన సంఘటన జరిగివున్నది

రెండురోజులు తెరపినివున్న యీ రంగంలో నేడు తిరిగి టాంకుల సమరం చెలరేగింది. భారత్ తుపాకులు, టాంకులు, శత్రు టాంకుల శేషాన్ని కూడా యివాళ మట్టిపెట్టాయి.

ఇది యిలా వుండగా, మన సేనల పురోగమనాన్ని నిరోధించే యత్నంలో నేడు కనీసం ముమ్మారు పాకిస్తాన్ సాబర్ జెట్‌లు, బి—57 బాంబర్ మన అగ్రశ్రేణి దళాలపై దాడిచేశాయి. అయినప్పటికీ మన సేనలు అనుకున్న పథకం ప్రకారమే ముందంజ వేస్తున్నాయి. నేటి సాయంకాలం వేళకు శత్రువు కాళ్లకు బుద్ధిచెప్పసాగాడు కూడా.

పాకిస్తాన్ నాటిరంగంలోకి సుమారు 90 టాంకులను దింపింది. అందులో అన్నీ అమెరికన్ తయారీయే! పటాన్ టాంకులు, షాఫీటాంకులు, వాకర్—బుల్ డోజర్‌లు వున్నాయి. యుద్ధం హోరాహోరీగా జరిగింది. వెనుకటికి ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ఫీల్డ్‌మార్షల్ రోమెల్ ఒక్కరోజులో, —ఎల్—అలామీన్ రంగంలో—సుమారు 70 బ్రిటిష్ టాంకులను పట్టుకోగలిగాడు. ఆతర్వాత యింతటి పరాక్రమోపేతమైన సంఘటన సియాల్‌కోటలో 52 టాంకులను భారత్‌సేనలు కైవసంచేసుకోడమేనని పరిశీలకులుఅంటున్నారు.

అయూబ్ పతనానికి కుట్ర: "డెయిలీ టెలిగ్రాఫ్" కథనం

లండన్, సెప్టెంబర్ 14 : పాకిస్తాన్‌లో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు రాజీనామా మీద అస్థిరత్వం ఏర్పడిందని, అయన త్వరలో పదవీభ్రష్టుడు కాగలడని, బహుశా కాశ్మీర్ మీద, పాకిస్తాన్ మీద దండయాత్ర జరగవచ్చునని అమెరికా గూఢచారి శాఖ (సి. ఐ. ఎ) వారు భారత ప్రభుత్వాన్ని ముందుగా హెచ్చరించినట్లు "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక నేడు ప్రధాన పుటలో తన ప్రత్యేక విలేఖరి కథనాన్ని ప్రచురించింది. ఈ విలేఖరి పేరు నిక్సన్ ఆన్నాట్. ఈ వార్త ఎక్కడ నుంచి వచ్చినది దానిలో లేదు. ఈ కథనం వివరాలు ఇవి:—

"పాకిస్తాన్‌తో యుద్ధానికి దిగాలనే నిర్ణయానికి భారత్ రావడానికి ముందుగానే, అమెరికా కేంద్ర గూఢచారి శాఖవారు, పాకిస్తాన్‌లో తిరుగుబాటు తప్పదని, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రాజకీయంగా బలాన్ని కోల్పోయాడని, అయన త్వరలో పదవీభ్రష్టుడు కావచ్చునని ఢిల్లీకి తెలియజేశారు. కాశ్మీర్‌పై దాడికి పాకిస్తాన్ ఆయత్తం అవుతున్నదని అమెరికా గూఢచారిశాఖ ఇచ్చిన సమాచారంలో నిజం కలదని భారత్ సంతృప్తి చెందింది. లష్కరీ కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణిలోని సైనిక గస్తీ కేంద్రాల పునర్నిర్మాణ సంగతి ఢిల్లీలోని అమెరికా రాయబారి కార్యాలయానికి తెలియజేయడం జరిగింది.

"రెండవ రంగాన్ని ప్రారంభించాలని భారత్‌కు గల యోచన సంగతి ముందుగా అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్‌కు తెలుసునని నేను నిశ్చయించడానికి అగిన ఆధారాలు ఉన్నాయి. యుద్ధరంగ విస్తరణ భారత్ చేసుకున్న నిర్ణయానికి, అమెరికా ఆమోదన మూచన— అయితే అది పూర్తి ఆమోదం కాదు— ఉందన్న సంగతి సెప్టెంబర్ 4 శనివారం నాకు తెలిసింది. ఆ రోజున ఢిల్లీలో అమెరికా రాయబారి శ్రీ బవుల్స్ భారత ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు".

డైలీ టెలిగ్రాఫ్ ప్రచురించిన ఈ కథనాన్ని లండన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం వారు ఒక ప్రకటన ద్వారా పూర్తిగా నిరాకరించారు. పాకిస్తాన్‌పై దాడి చేయమని భారత్‌ను ప్రోత్సహించడం లేదా పాకిస్తాన్‌పై భారత్ వ్యూహాన్ని గురించి ముందు సమాచారం అనేది అమెరికాకు ఎంతమాత్రం తెలియదన్నారు. కాగా పోరాటాన్ని నిలుపు చేయడానికి అమెరికా శక్తి వంచన లేకుండా ప్రయత్నించిందని, సమితి కార్యదర్శి శాంతి సాధనకు చేస్తున్న కృషిని అమెరికా పూర్తిగా సమర్థిస్తున్నదని కూడా వివరించారు.

ఈ పత్రిక ప్రచురించిన కథనం "జాతీయ లేని చెత్త" అని కామన్‌వెల్త్ వ్యవహారాల కార్యాలయ ప్రతినిధి ఒకరు ఖండించారు.

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం

మలేసియా ప్రయత్నాలు

కౌలాలంపూర్, సెప్టెంబరు 14 : భారత్, పాకిస్తాన్ 'యుద్ధంపై' కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ఏర్పాటు చేసేందుకు, మలేసియా యిటీవ కామన్వెల్త్ ప్రధాన్యతతో సంప్రదింపులు జరుపుతున్నదని, పిడికాంగశాఖ ప్రతినిధి ఇచే ఆహమద్ బార్డిన్ నేడిక్కడ చెప్పారు.

ఈ సంప్రదింపులు, వివిధ కామన్వెల్త్ దేశాల రాజధానులలోవున్న మలేసియా ప్రత్యేక కార్యాలయాలద్వారా జరుగుతున్నాయని ఆ ప్రతినిధి అన్నారు.

అయితే యింతవరకూ ఎవరినుంచీ, ఎట్టి సమాధానము రాలేదు.

కామన్వెల్త్ శాంతిసాధన ప్రయత్నాల వల్ల ప్రయోజనం ఏదైనా కలగాలంటే, సాధ్యమైనంత త్వరలో సమావేశం ఏర్పాటు కావాలని అధికార ప్రతినిధి చెప్పారు.

మన బలాల విజయాలు

(1 వ పేజీ తరువాయి)

లక్షిత ఆయుధ సామగ్రితో ముందుకు చొచ్చుకు రాయత్నించిన శత్రువు ప్రయత్నాలను మన దళాలు భగ్నం చేశాయి. చలాటాంకులు మనదళాలకు చిక్కాయి. అందులో కొన్ని సిబ్బందితోసహా స్వాధీనమైనాయి.

దేరాబాబానాక్, బార్మర్ రంగాలు : ఈ రంగాలలో మన లక్ష్యాలు 'బాగా నెరవేరాయి.'

హాజీపీర్, టిత్వాల్ రంగాలు : మనదళాలు, పరికొన్ని పాక్ చౌకీలను తుడిచిపెట్టాయి. ఈ తుడిచివేత కార్యక్రమంలో, మనదళాలు శత్రుదళాలకు విపరీతంగా ప్రాణనష్టం కలిగించి, ఆయుధ సామగ్రి, మందుగుండు చెప్పుకోదగ్గ పరిమాణంలో స్వాధీనం చేసుకున్నాయి. అక్రమ ప్రవేశానికి ఉపకరించే ముఖ్యమార్గాలను మన దళాలు పట్టుకున్నాయి. మునుమముందు పాకిస్తానీలు చేయగల చర్యలను నిరోధించేయుగలిగేటంతటి అధికారాన్ని, యిప్పుడు మన దళాలు సాధించాయి.

అక్రమ ప్రవేశకులు కూడా, విశేషంగా మన దళాలు ప్రాణనష్టం కలిగించాయి.

భారత వైమానికదళానికి చెందిన విమానాలు, పదాతి దళాలకు అద్భుతమైన సహకార మిస్తున్నాయి. శత్రుసైనిక స్థావరాల మీద, విమానాశ్రయాలమీద మన విమానాలు దాడులు జరిపాయి. మన విమానాలు కోహాట్, పెషావర్‌వద్దవున్న వైమానిక స్థావరాలమీద కూడా దాడిచేశాయి.

వైమానిక పోరాటాలనుంచి తప్పుకుని, పాక్ విమానాలు పౌరప్రాంతాలమీద, పౌర విమానాశ్రయాలమీద దొంగదాటుగాదాడులు జరిపాయి. ('పిస్సు సిగ్గు' అని పద్యాల కేకలు.)

తూర్పురంగంలోని బాగ్‌డోగ్రా, బారక్‌పూర్‌లమీద, అగర్తాలాదగ్గవున్న పౌర విమానాశ్రయంమీద శత్రువిమాన దాడులు జరిగాయి.

గత నాలుగురోజులో, మన దళాలు 66 పాకిస్తానీ టాంకులను ధ్వంసంచేసి, 32 టాంకులను స్వాధీనం చేసుకున్నాయి. ఇందులో రెండు టాంకులు సిబ్బందితోసహా స్వాధీనమైనాయి. మన వైమానికదాడివలన, శత్రువుల కాల్బలవలన 15 పాక్ విమానాలు నాశనమైనాయి.

రక్షణశాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు యివే విషయాలను రాజ్యసభలో ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకులతో ప్రధాని చర్చ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 14

సమితి యుద్ధ విరమణ తీర్మానంపై ఉథాంట్‌తో తాష్కెంటు వరకు జరిపిన చర్చలను గురించి అన్ని ప్రతిపక్షాల నాయకులకు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు వివరించారు

ఈ సమావేశం నేటి మధ్యాహ్నం పార్లమెంటు భవనంలో జరిగింది.

సమితి కార్యదర్శి యుద్ధవిరమణ ప్రతిపాదనకు సంబంధించి కొన్ని విషయాలను ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

ఉథాంట్‌తో తమ చర్చలు పూర్తి కాలేదనీ, నేడు మరల సమితి కార్యదర్శిని తాము కలిసికో బోతున్నామనీ ఈ సమావేశంలో ప్రధాని మంత్రి తెలిపారు.

కేంద్ర సమాచారమంత్రి శ్రీమతి ఇందిరా గాంధినేటి ఉదయం సమితి కార్యదర్శి ఉథాంట్‌ను కలుసుకున్నారు.

ప్రభుత్వ చర్యలకు జంట నగరాల ప్రజల మద్దతు

పాక్ దురాక్రమణ అరికట్టటానికి వివిధ సంస్థల దీక్ష: రక్షణనిధికి వసూళ్లు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 14 : పాకిస్తాన్ దురాక్రమణను అరికట్టి, సాయుధ అతిక్రమణదారులను తరిమివేయటానికి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పూర్తిగా సమర్థిస్తూ, ఇందుకు తమ సహాయ సహకారాలను సంపూర్ణంగా ప్రభుత్వానికి అందజేయటానికి జంటనగరాలలో అనేక కార్మిక, రాజకీయ, సాంఘిక, విద్యార్థి సంస్థలు సంసిద్ధతను వెల్లడించాయి.

వీరాను సమయంలోనూ, సెలవుదినాలలోనూ కూడా పనిచేసి, ఉత్పత్తిని పెంచేందుకు, తద్వారా వచ్చిన జీతాన్ని దేశరక్షణ నిధికిసమర్పించేందుకు, కార్మికులుఉత్సాహం చూపుతున్నారు. అధికారపక్షంతో అన్నిరాజకీయ పక్షాలు ఏకమై, పాకిస్తాన్ ఆగడాలను నిరసిస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను అన్నిపక్షాలవారు సమర్థిస్తున్నారు.

ప్రభుత్వం బహుముఖ సమాచారాన్నదనైన సాంఘిక వ్యతిరేక శక్తులను, పంచమాంగ దళాలను నిర్దాక్షిణ్యంగా, కట్టిడి చేయటానికి తీవ్రంగా కృషిచేస్తున్నది. పోలీసు అధికారులు ప్రత్యేకదళాల సహాయంతో రాత్రింబగళ్లు శాంతిభద్రతలను కాపాడటానికి కీలకప్రాంతాలలో పహారా కాస్తున్నారు.

గస్తీఏర్పాట్లు ప్రభుత్వం పటిష్టం చేస్తున్నది. ఏదైనా వున్నప్పటికీ జంటనగరాలలో ప్రజలు తమ దైనందిన కార్యక్రమాలతో ప్రశాంత జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

హోటల్ వ్యాపారస్థులు శ్రీ పుట్టన్నయ్య అధ్యక్షతన సమావేశమై, దేశరక్షణ నిధికి 13,008 రూపాయలు వసూలుచేసి పంపారు. బట్టల వర్తకుల సంఘంవారు పాకిస్తాన్ దురాక్రమణను తీవ్రంగా ఖండించారు. రక్షణనిధికి నిధులను వసూలు చేయటానికి, రక్తదానం యివ్వడానికి వారు నిశ్చయించుకున్నారు.

హైదరాబాద్ ఉపమేయర్ శ్రీ రహమత్‌అలీ, మజ్లిస్ ఉలేమా ఎ డక్కన్ కార్యదర్శి శ్రీ మనవులానా సయ్యద్ షేక్ అహమ్మద్, మతోన్మాదులు, స్వార్థపరులు, ఈ సమయంలో మతకలహాలను రెచ్చగొట్టకుండ అప్రమత్తతతో వ్యవహరించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పెషావర్‌పై దాడి: అమెరికా ఆందోళన

న్యూయార్క్, సెప్టెంబర్,13: భారత్—పాకిస్తాన్ పోరాటంలో అమెరికాను ప్రధానంగా ఆందోళన పరిచే విషయం పాకిస్తాన్ కీలక స్థావరమైన 'పెషావర్‌పై దాడి అని అమెరికన్ పత్రిక "న్యూస్‌వీక్" పేర్కొన్నది.

పెషావర్ విమాన స్థావరం యు—2 గూడచారి విమానాలకు నిలయంగా పని చేస్తున్నదని, సోవియట్ రష్యా, చైనా రేడియో వార్తలను వారి రహస్య కార్యక్రమాలను వెల్లడించే కీలక ప్రాంతంగా ఇది వ్యవహరిస్తున్నదని ఆ పత్రిక వ్రాసింది.

దినఫలం

సూర్యుడు సింహరాశిలో; సెప్టెంబరు 1. బుధవారం ఉదయం గం 8.8 వరకు తిథి పంచమి కాదు. తరువాత షష్ఠి. నక్షత్రం పంచమి రాత్రి. 16 గురువారం— ఉదయం గం. 7.56 వరకు తిథి షష్ఠి. తరువాత సప్తమి కాదు. నక్షత్రం పంచమి కాదు

15-9-1965 బుధవారం

శ్రీ శ్రీ సం 1887 భా దవది పూర్ణిమ 24 మేషం

ఆదాయం మామూలుగానే ఉన్నా రాబడి తక్కువ యుయ్యాలకి ఎంతకపోవడం వలన యుయ్యాలకు కలుగులుంది. స్నేహితులతో పాటివారితో పాటే తగ్గుతుంది. కుటుంబ కార్యక్రమాలు కొంచెం

భారత-పాక వైరాన్ని ప్రజ్వలింపచేయవద్దు

8—రష్యా హెచ్చరిక

"ఏ ప్రభుత్వానికైనా భారత్ పాక్‌ల వివాదంలో 'అన్నికి అజ్యంలా తోడయ్యే రెచ్చగొట్టే ప్రకటనలు చేయగల హక్కు ఎంతమాత్రమూ లేదని' సోవియట్ యూనియన్ నేడు హెచ్చరించింది.

మాస్కో, సెప్టెంబర్ 13:

తమ విధానాలతోనూ, కలహ ప్రేరేపక వ్యాఖ్యానాలతోనూ భారత్ పాక్‌ల వైరాన్ని పెరాటాన్ని మరింత ప్రజ్వలింప జేసే దేశాలను శత్రువులు, వారు తమ యూ"కొంపలు తగులబెట్టే" విధానాలకు బాధ్యతవహించాల్సి ఉంటుంది అని సోవియట్ యూనియన్ హెచ్చరిక చేసినట్లు టాస్ ప్రకటించింది.

భారత్ పాక్‌లకు మరోసారి పోరాటాన్ని విస్తృతం చేయకుండా నిలుపు చేయమని అడ్డి చేస్తూ సోవియట్ యూనియన్ టాస్ ద్వారా పై హెచ్చరికలు చేసింది.

భారత్ పాకిస్తాన్‌లకు రష్యా యుద్ధాన్ని ఆరికట్టే చర్యలకు వెంటనే పూనుకోమని విజ్ఞప్తి నేడు చేసింది. యుద్ధాన్ని మరింత విస్తృతం చేస్తే, పరిణామాలు యింకా విషమంగా ఉండవచ్చును. పరిస్థితులు విషమించి యింకా కొత్త సమస్యలు ఉత్పన్నం కావచ్చును అని రష్యా ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నది.

శాంతి పాక్— భారత్ పరిపాడ్దులలో విజయాన్ని సాధించాలని రష్యా తన ఆకాంక్షను ప్రకటించింది.

ఈ సందర్భంలో టాస్ ప్రకటన యిలా పేర్కొన్నది: "ఎటేపాకిస్తాన్ భారత్‌ల యుద్ధంవల్ల వాటి వైరం వల్ల ప్రయోజనాలను పొందగోరే కొన్ని స్వార్థ శక్తులు ఉన్నాయి.

"ఈ శక్తులు తమ కలహ ప్రేరేపక విధానాలతో భారత్ — పాకిస్తాన్‌ల వైరాన్ని మరింత విషమింప జేయ జూస్తున్నాయి "ఇలా యీ పద్ధతి కొనసాగితే చాలా శాదేల. ఒకటి తర్వాత ఒకటి వైరానికి దిగి పొయ్యి అవుతుంది. అది చాలా ప్రమాదభరితమైన పరిణతి"

ఇక యిప్పటి యీ పోరాట పరిస్థితి కేవలం భారత పాకిస్తాన్‌లకు చెందినదే కావచ్చును. కాని అందుకు దోహదంగా మిగతా దేశాలు చేయగలిగే కృషి చాలా ఉన్నది. అన్ని దేశాలు యీ విషమ పరిస్థితులను రక్షణాన్ని అపడానికి యత్నం చెయ్యాలి. అంతే కాదు. యీ రెండు దేశాల వివాదాన్ని రాజకీయజేసి స్వప్రయోజనాలకు వాడుకోజూసే శక్తులను యావత్ ప్రపంచమూ అణచాలి.

ప్రకటనలో రష్యా అవసరమైనచో, రెండు దేశాలు కోరితే భారత్ పాక్‌ల వివాద పరిష్కారానికి తమ పలుకుబడిని వినియోగించుతామన్న ప్రతిపాదనను తిరిగి చేసింది.

—:o:—

శత్రు విమానాన్ని కూల్చిన ఆంధ్ర వీరుడు రాష్ట్రపతిచే "వీరచక్రం" ప్రదానం

జమ్ము, సెప్టెంబరు 13:

జమ్ము ప్రాంతంలోకి వచ్చిన పాకిస్తాన్ కాల సాబర్ జెట్ విమానాన్ని పడగొట్టిన వీర్ రక్షకుడు గుంటూరు జిల్లాకు చెందిన వీర్ సం.ల పోతురాజు అనే యువకుడు. అతనికి రాష్ట్రపతి "వీరచక్ర" పతకం బహూకరించారు. దళవాయి ఆ పతకాన్ని అతడికి అన్న అందజేశారు.

మన వైమానికుల సాహస చర్యలు ఇలా ప్రశంసిస్తుండగా శత్రువుల సాబర్ జెట్ విమానాలు పడగొట్టడంలో మన రక్షణదళాల ప్రదర్శిస్తున్న చాతుర్యం ధైర్యసాహసాలు అతిప్రశస్తంగా వున్నాయి. శత్రు విమానాలను ధ్వంసంచేయటానికి జమ్ము ప్రాంతంలో మన వారు 'ఎ.సి.కె. ఎ.సి.కె.' రకం విమానవిధ్వంసకశతఘ్నులను వాడుతున్నారు.

ఈ శతఘ్నులు శత్రువుల సాబర్ జెట్ విమానాలకు, వారి విమాన చోదకులకు సీడకలల వలె ఉన్నాయి. గత కొద్ది రోజులోపు 6 సాబర్ జెట్ విమానాలను మన దళాలు పడగొట్టాయి.

మన శతఘ్నిదళాల సాహసోపేత చర్యలను యుద్ధ ప్రాంతాలను సందర్శించే పత్రికా విలేఖరులు విపరీతంగా మెచ్చుకుంటున్నారు. మనకుగల ఈ శతఘ్నులతో సాబర్‌జెట్ వంటి విమానాలను పడగొట్టడం అతి క్లిష్టమని, మన సైనికుల నేర్పు ప్రశంసనీయమని వారు అంటున్నారు.

పాటియాలా డివిజన్‌లో 14 మంది పాక్ పారాట్రూపర్ల బందీ

అంబాలా, సెప్టెంబర్ 14: పాటియాలా డివిజన్‌లోని రెండు ప్రాంతాలలో పాకిస్తాన్ పారాట్రూపర్లకు పంజాబ్ పోలీసులకు నుద్య జరిగిన సంఘర్షణలో యూనిఫారంలో గల 14 మంది పాక్ పారాట్రూపర్లు పట్టుబడ్డారు. పారాట్రూపర్లతో గ్రామీణులు కూడా పోరు జరిపారు.

భాటిండాజిల్లాలోని రమణ అల్బేల్‌సింగ్ గ్రామానికి ఒక మైలు దూరంలో మొదటి సంఘర్షణ జరిగింది. అక్కడ 11 మంది సాయుధులైన పారాట్రూపర్లు పోలీసులకు దొరికి పోయారు. హరిదగ్గర సంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను మందుగుండును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పాక్ గూఢచారులు

అస్సాంలో 177 మంది అరెస్టు

షిల్లాంగ్, సెప్టెంబర్ 14: అస్సాం రాష్ట్రంలో, విద్రోహ కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న అనుమానంపై ఇంతవరకు 177 మందిని అరెస్టు చేసినట్లు ఇక్కడ అధికార పూర్వకంగా తెలియ వచ్చింది. షిల్లాంగ్‌లోనే 16 మందిని అరెస్టు చేశారు. రాష్ట్ర శాసన సభలో స్టెనోగ్రాఫర్‌గా పని చేస్తున్న ఒకవ్యక్తి కూడా ఇందులో ఉన్నాడు.

సిలిగురి సబ్ డివిజన్‌లో 38 మందిని అరెస్టు చేశారు.

పశ్చిమ బెంగాల్‌లోని నూల్దా జిల్లాలో ఒక ప్రొఫెసర్, ఒక డాక్టర్‌తో సహా 24 మందిని పోలీసులు నిర్బంధంలోనికితీసుకున్నారు.

ఢిల్లీలో మరి 9 మంది అరెస్టు

ఢిల్లీలో మరి తొమ్మిది మంది పాకిస్తానీయులను నిర్బంధించారు. వీరికో ఢిల్లీలో ఇంతవరకు అరెస్టు అయిన వారి సంఖ్య 51 కు పెరిగింది.

పశ్చిమబెంగాల్‌లో మొత్తం 600 మంది అరెస్టు

కలకత్తా, సెప్టెంబర్ 14— పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకు 70 మంది పాకిస్తాన్ జాతీయులను అరెస్టు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

అంతే కాకుండా విద్రోహ కార్యకలాపాలు జరుపుతున్నారన్న అనుమానంపై రాష్ట్రంలో 600 మందిని నిర్బంధించినట్లు ఆయన తెలిపారు.

కేరళలో త్రిచూర్ సమీపంలోని మన్నాపంలో బిచ్చగాని వేషంలో అనుమానాస్పద పరిస్థితులలో తిరుగుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.



ఢిల్లీలో పురానాఖిలాపద్ద దాగిన పాకిస్తాన్ పారాట్రూపర్లను పట్టుకొనడానికి పోలీసులతో సహకరిస్తున్న పౌరులు.

8 అంగుళాల శతఘ్ని, 100 పౌనుల గుండు

సియాల్‌కోట రంగంలో పాకిస్తాన్ ఉపయోగిస్తున్న కొత్త ఆయుధం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14: జమ్మూ—సియాల్‌కోట రంగంలో పాకిస్తానీయులు ఎనిమిది అంగుళాల వ్యాసంగల శతఘ్నులను ఉపయోగించారు. శత్రువు వాడిన ఆయుధాలను చిట్టి చూడగా ఏ రంగంలోను జరుగనటువంటి భీషణ సమరం ఈ రంగంలో జరిగినట్లు బోధపడుతున్నది.

భారతీయ భద్రతా దళాలు అద్భుత మైన నైపుణ్యాన్ని—ప్రతిభను చూపడంతో శత్రు సేనలు ఎంతగా ధైర్యాన్ని కోల్పోయింది కూడా రంగంలో జరిగిన పోరాటం వల్ల స్పష్టమవుతోంది.

ఇక్కడ పోరాటం ప్రారంభమైనప్పటి మూడవ రోజున పురోగమిస్తున్న మన సైనికులను లక్ష్యగించడం కోసం శత్రు సేనలు పందల పౌనులబరువుగల అయిదుగుండ్లను కాల్చాయి. కానిమన శతఘ్ని దళం శత్రు శతఘ్నులను మూగనోయేటట్లు చేశాయి.

పాకిస్తాన్ సైన్యం ప్రయోగించిన గుండ్లు ఫలితంగా భూమి మీద అయిదు అడుగుల వ్యాసంగలలోతైన గోతులు పడ్డాయి. ఆ గోతులను మన పత్రికా విలేఖరులు చూశారు.

భారత సైన్యానికి తీవ్ర ప్రతిఘటన ఎదురైన ఒక ప్రాంతంలో శత్రు సైనికులు కాంక్రీట్ స్థంభాల వెనుక నుంచి కాల్పులు సాగించటం కన్పించింది. భారత్‌పై దాడికి పాకిస్తాన్ చాలా కాలంగా సన్నాహాలు చేస్తున్నదని దీనివల్ల విదిత మవుతున్నది.

ఈ రంగంలో జరిగిన శతఘ్నియుద్ధంలో పాల్గొన్న భారత సైనికులందరూ ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లకు చెందిన ముస్లిం యువకులే. ఆయూబ్‌ఖాన్, అతని సహచరులు జనాలుద్దీన్ కిద్వాయ్, అబ్దుల్ హమీద్ ఖాన్, ముస్తాన్ హుస్సేన్‌ఖాన్, నజీర్ అలీ ప్రభృతులు అమెరికాలో తయారైన ఛాఫీ టాంకులు నిధ్వంసం చేసి దానిలోని పాకిస్తానీయులను నిర్బంధించారు.

—:o:—

"భారత్-పాక్ వివాదానికి చైనా దూరంగా వుండాలి"

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రస్క్ హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 14:

అమెరికా విదేశాంగ శాఖామంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న ఇక్కడొక ప్రకటనచేస్తూ భారత్-పాకిస్తాన్‌ల వివాదానికి, చైనా దూరంగా వుండాలని, ఆ వివాదాన్ని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి పరిష్కరించాలని చెప్పారు.

శ్రీ రస్క్ విలేఖరులతో మాట్లాడుతూ, భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడిన ప్రస్తుత వివాదంలో చైనా జోక్యం ఉన్నదని కొంత మంది భావిస్తున్నారని తాను అనుకొంటున్నానని, అయితే సోవియెట్ వైఖరి ఇంతవరకు సహాయ కారిగా ఉందని అన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ భారత్ పాకిస్తాన్‌ల పోరును విరమింపజేయ గలరని తాను ప్రగాఢంగా ఆశిస్తున్నానని, ఈ వివాదం విషయంలో భద్రతా మండలి చర్యలన్నీ ఇంతవరకు ఏకగ్రీవంగా ఉన్నందుకు అమెరికా హర్షిస్తున్నదని ఆయన చెప్పారు.

అంతకు ముందు శ్రీ రస్క్, సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం రహస్య సమావేశంలో పాల్గొన్నారు. భారత్—పాకిస్తాన్‌ల పోరాటాన్ని గురించి, వియత్నాం యుద్ధాన్ని గురించి ఆయన ఆ సమావేశంలో ఒక గంట సేపు వివరించినట్లు తెలుస్తున్నది.

—:o:—

రావల్పిండికి టర్కీ-ఇరాన్ నాయకుల ఆగమనం

రావల్పిండి, సెప్టెంబరు 14— ఇరాన్ ప్రధాన మంత్రి అమీర్ అబ్బాస్ హోవీదా, టర్కీ విదేశాంగ మంత్రి హసన్ ఇసాక్‌లు, పాకిస్తాన్ నాయకులతో సైనిక సహాయాన్ని గురించి చర్చలు జరిపే నిమిత్తం నే డిక్కడకు వచ్చారు.

వారిరువురూ నేడు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌ను కలుసుకొనవలసివుంది.

భారత్‌పై పోరులో పాకిస్తాన్‌కు సైనిక సహాయం చేయడానికి టర్కీ, ఇరాన్‌లు రెండు తమ సంసిద్ధతను వ్యక్తంచేశాయి. ఉభయ దేశాల నాయకులు పాక్ రాజధాని నగరంలో 48 గంటలపాటు వుండగలరని అనుకొంటున్నారు.

గోధ్రా రోడ్డుపై పాక్ బాంబులు

జైపూర్, సెప్టెంబరు 13: బార్మెర్ జిల్లాలోని గోధ్రారోడ్డు పై పాకిస్తాన్ విమానాలు నేటి మధ్యాహ్నం బాంబులు వేశాయి. పెద్ద నష్టమేమీ జరగలేదు.

లాహోర్ రంగంలో కీలకమైన 'బురుజు' స్వాధీనం

లాహోర్‌రంగంనుంచి, సెప్టెంబర్ 13: డేరాబాబానానక్ ప్రాంతంలోని ఒక పెద్ద 60 అడుగుల ఎత్తైన సిమెంటు "కాంక్రీటు" బురుజును మన సేనలు హస్తగతం చేసుకున్నాయి. ఈ బురుజుమీదనుంచే పాకిస్తాన్‌సేనలు—దానివిపరీతంగల కేంద్రంగా వాడుకుంటూ కాల్పులు సాగిస్తూ వుండేవి. ఇది పరిశీలనకు సులువైన నిఘాపేక్షి, కాల్పులు చేయడానికి చాలా అనువైన స్థానం. వీరిని యీ గోపురంమీదనుంచి తొలగించాలనే శత్రువు విఫలయత్నాలకు, నారు అనుకున్న దానికంటే తొందరగా డేరాబాబానానక్ వంతెనను సైన్యం పదిలపరాళ్లకు బుద్ధిచెప్పవల్సి రావడమే బుజువు అని పి. టి. ఐ. విలేఖరి యిక్కడనుంచి వ్రాస్తున్నారు.

శత్రుసేనలు పన్నాగం వేసుకున్నట్లు డేరాబాబానానక్ వంతెనను ధ్వంసం చేయలేక పోయారు. వారు రావిదగ్గిమీద యీ వంతెనలోని ఒక "కాన"ను మాత్రం పడగొట్టగలిగారు. ఈవంతెన మన సేనల హస్తగతం అయినప్పుడు, పాక్‌సేనలు ఎన్నో టాంకులను వదిలేశారు.అందులోని రెండు ఎట్టి ఎదురు కాల్పులుచేయకుండానే పశము య్యాయి.

ఈ బురుజును కైవసం చేసుకోడానికి రెండురోజుల తీవ్రమైన పోరు అవసరమైనది. కాని యీ గోపురంనుంచి మనవారు పాక్ సేనలపై మంచినిఘా వేయడమేగాక, పురోగమనానికి కూడా యీ స్థానం చాలా దోహదిస్తున్నది. ఈ ప్రాంతంలో శత్రువుల తుపాకులు యింకా ప్రేలుతూనే వున్నాయి. కాని మన సేనలు వాటికి గట్టిజవాబు చెపుతూనే వున్నాయి.

హైదరాబాదు, సెప్టెంబర్ 14: కేంద్ర పారక్షణ సంఘ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ సాయంకాలం 5—30 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఒక బహిరంగ సభ జరుగుతుంది. సుబ్బయ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా మాట్లాడతారు.

'త్రిసూత్ర పథకాన్ని భారత్ ఆమోదిస్తేనే యుద్ధ విరమణ'

లేనిపక్షంలో వెయ్యేండ్లపోరుకు పాకిస్తాన్ సిద్ధమని భుట్టో ప్రగల్భం

రావల్పిండి, సెప్టెంబరు 14:

భారత్-పాకిస్తాన్ పోరాటం అంత మొందడానికి తాము ప్రతిపాదించిన "త్రిసూత్ర పథకాన్ని" ఆమోదించక పోయిన పక్షంలో "యుద్ధం కొనసాగుతుందని" పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో గత రాత్రి ప్రకటించారు.

శ్రీ భుట్టో తన నివాస భవనంలో విలేఖరులతో మాట్లాడుతూ తమ త్రిసూత్ర పథకాన్ని భారతదేశం ఆమోదించక పోతే యుద్ధం కొనసాగ గలదన్నారు. ఈ పథకం, సంప్రదింపులు జరపడానికి వీలులేనిదని ఆయన చెప్పారు.

"మాది చిన్నదేశం అని మాకు తెలుసు. అయినా "కాశ్మీర్ విముక్తిని" సాధించడానికి అవసరమైతే వేయి సంవత్సరాలపరకైనా పోరాటం జరుపుతాము." అని ఆయన పేర్కొన్నారు.

కోయంబత్తూరు, సెప్టెంబర్ 13: కోయంబత్తూరులోని రోటరీ క్లబ్ సభ్యులు ఇరుపై ప్రతిపాదిత జాతీయ రక్షణ నిధికి వరాలు పంపాలని నిర్ణయించారు.

ఆక్రమిత కాశ్మీర్ ప్రజలపై నిర్బంధాలు

వేయిమందికిపైగా అరెస్టు

శ్రీనగర్, సెప్టెంబర్ 13: పాకిస్తాన్ నిర్వాసితులు కారణే అనుమానంపై వేయి మందికిపైగా ప్రజలను పాక్ ఆక్రమితకాశ్మీర్‌లో పాక్ అధికారులు అరెస్టు చేశారు.

ఛింబర్‌రాజా సుల్తాన్ హైదర్‌ను, ఆయన అనుచరులు 7 మందినికూడా పాక్ పోలీసులు నిర్బంధంలో ఉంచారు.

ఆ రాజా బహిరంగ సభలు జరిపి, పాక్ వ్యతిరేక ప్రచారం జరిపినట్లు అధికారులు ఆరోపించారు.

కాశ్మీర్‌లోకి సాయుధ అతిక్రమణ మూకలను పాక్ ప్రభుత్వమే పంపిందని, కాశ్మీర్ ప్రజలు భారత ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని ప్రచారంచేత నమ్మించడంలో అయూబ్‌ఖాన్ విఫలుడైనాడనీ అనడమే ఆ రాజా దోషం.

విల్సన్‌కు శాస్త్రి, అయూబ్‌ల సమాధానం

లండన్, సెప్టెంబర్ 14—ప్రధాని విల్సన్ పోరు విరమణను కోరుతూ వ్రాసిన లేఖలకు భారత్—పాకిస్తాన్‌లనుంచి వచ్చిన సమాధానాలు స్నేహ పూర్వకంగా వున్నవనీ, సమితి కార్యదర్శితో తాము చర్చలు కొనసాగించగలమని ఉభయదేశాల ప్రధానులు సూచించారని కూడా ఆ ప్రతినిధి అన్నారు.

ఈ లేఖలను గురించి ప్రధాని విల్సన్ అన్ మంత్రివర్గంతో చర్చించారు. వ్యవహారాల మీద సంఘంతో చర్చలు జరుపుతారు.

జామ్-బక్

చర్మ వ్యాధులకు ప్రభావమైన అయింట్ మెంట్

చర్మము మీద గాయములు, స్ఫోటములు, గజ్జి అంటు వ్యాధులను జామ్-బక్ వెంట నే క్రియ మగా, నిశ్చయముగా మరియు సురక్షితముగా నివారణ కలుగును. ఇది పొషకమూలిక పదార్థాలతో తయారైనది. ఇందులోని విషమూలికలతో ఎంచబడిన వస్తువులతో తయారు చేయబడుచున్నది. దీనిలో జంతువుల క్రొవ్వు వుండదు.

అన్ని మెడికల్ స్టోర్స్ మరియు కెమిస్టులవద్ద దొరకును.

SH81-FZ-9 TEL

మద్రాస్ స్టేటునకు డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్ మోతీ & కంపెనీ
పి. బి. బాక్సు నెం. 1902, మద్రాస్-1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
ప్రాజెక్ట్స్ వింగ్
టెండరునోటీసు నెంTP/19/65

శ్రీశైలం ప్రాజెక్టువద్ద ఈ దిగువ కమతరపిన విమానరీ సామానులను సప్లయి చేయుటకై, అమరిపైనవలో, దాని పూర్తి వివరములను ఆతనరపిన నీలువేసి టెండర్లు దాస్తేటులో ఈ క్రింది సంతకము దాలుకికి, దాఖలు చేయుగోరబడుచున్నవి.

1. కంట్రోల్ కియాస్క్ 3
2. వాల్వ్స్ మీటరు మరియు బలమైన ట్రాన్సు ఫార్మర్లుతో గల కంట్రోల్ కియాస్క్ ... 1
3. 11 K.V 400 amps A B. స్విచ్లు (బస్ టైప్) ... 20
4. 11 K.V 100 amps A. B. స్విచ్లు (ట్రాన్సుఫార్మర్లకు) 11
5. 1000 KVA. 11 KV/416U ఆవుట్ డోర్ టైప్ ట్రాన్సు ఫార్మర్ ... 2
6. 500 KVA. 11 KV/416U ఆవుట్ డోర్ టైప్ ట్రాన్సుఫార్మర్ ...8 నెం.
7. L. T. O.C.B. 1000 amps 600 V ... 7 నెం.
8. L. T. OCB 2000 amps 600 V ... 8 నెం.
9. L. T. Pannel of 1500 amps capacity 3 with neutral 2 feeding in and 5 take ofts with individual OCBs: of 1000 A and 400 A respectively: ... 8
10. 100 K: U. A. R ఇపి సిటిగల స్పీడ్ కంట్రోల్‌తో స్టాటిక్ కన్‌డెన్సర్లు. ... 35
11. ఫ్లెక్సిబుల్ కేబుల్, వెదర్ ప్రూఫ్ 600V గ్రేడ్, సింగల్ కోర్ 500 amps. 16400 Rft

పై టెండరు అప్లయు 15-10-1965 తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు అయిదవ బిడి, అదే రోజు మ. 3 గంటలకు అప్పుడే హాజరుకాగోరు టెండరర్లు లేక వారి ప్రతినిధులు యెదుట తెరువబడును. టెండరు ఫారముల సెట్టు విలువ సెల్సుటాక్సులోనివారు రు. 5—12. టెండరు ఫారములు, షరతులు మరియు పూర్తి వివరములుగల స్పెసిఫికేషనులు, మరియు బయానా సొమ్ము వివరములు కావలసినవారు టెండరు ఫారము సెట్టు ఖరీదు చెల్లించి, పని దినములలో 20-9-65 నుండి 25-9-65 తేదీలోగా యే పని దినములోనైనా ఈ క్రింది సంతకము దారునుడి పొందవచ్చును. టెండరు డాకు మెంట్లు విలువ తిరుగు జమరాదు. దానిని బ్యాంకు డ్రాఫ్ట్ రూపంలో ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా, మార్కాపూరునందలి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద బ్యాంకి డ్రాఫ్ట్ రూపంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వర్క్‌షాప్స్ అండ్ స్టోర్స్ డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేరు మీద చెల్లించవలెను. లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీలు లేక సబ్ ట్రెజరీలయందు. "P, W, Remittances-III-Other Remittances" అనే ఖాతాకు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వర్క్‌షాప్స్ అండ్ స్టోర్స్ డివిజన్ వారిపేర జమకట్టి, పొందిన బ్యాంక్ డ్రాఫ్ట్ లేక చలానా, దరఖాస్తులకు జతపర్చి పంపవలెను. టెండరు డాకుమెంట్లకై పంపు దరఖాస్తుల కన్నింటికి, రు. 5—12 లకు చలానా లేక బ్యాంకి డ్రాఫ్టు జతపర్చి సూపరింటెండింగ్ ఇంజనీరు, మెకానికల్ సర్కిల్, శ్రీశైలంప్రాజెక్టు, రెడ్‌హిల్స్, హైదరాబాదు-4, ఆంధ్రప్రదేశ్ వారికి పంపవలెను.

తేదీ 25-9-65 తరువాత టెండరు డాకుమెంట్లు స్వీకరించుటకై దరఖాస్తులు అందుకొనబడవు. టెండరుఖరీదు క్రిందపేర్కొన్న అడ్డర్లు, మనియార్డర్లు, చెక్కులు యే స్థితిలో కూడా అంగీకరింపబడవు. దేశీయ ఉత్పత్తిదారులనుండి వచ్చు ఆర్డర్లకు మాత్రం ప్రాధాన్యత చూపబడును.

(సి. సంజీవరావు.)

చీఫ్ ఇంజనీర్,
హైదరాబాద్-4
హెచ్ నెం: 3409-1

సూపరింటెండింగ్ ఇంజనీరు, సి.మ్యు.వి. మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు.

పెట్టుకోవలెను

నా తండ్రిగారయిన ముదుకూరి రాఘవయ్య గారు 4-9-65 శనివారం రాత్రి 12 గంటలకు పరమపదించినారు. తే 18-9-65 శనివారం వెళ్ళిలో జరుగుతుంది. కావున బంధువులు, మిత్రులు, అభిమానులు రాజమండ్రి రావలెను.

ముదుకూరి సత్యనారాయణ.

మన రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సదాశివమ్మగారి

బాలారాజ హెర్బలు

శిశువుల పోషణమునకు మంచి లాభదాయకమని పేరు వొందింది

పంగిడిపాలెం, అంగలూరు, అంగలూరు జిల్లా

టెండరు నోటీసు

పెంగిడిపాలెం తాలూకా పరిధి గ్రామపంచాయితీతో యీ దిగువ కమతరపిన పనికి సీలు చేసిన టెండర్లు 15-9-65 రవివారం మధ్యాహ్నం 3 గంటలకు పరిధి గ్రామ పంచాయితీ కార్యాలయములో యీ దిగువ పరిస్థితులు కలిగి వారెవరైనా, వారి అనుమతి పొందినవారే గాని స్వీకరించబడును. అదేరోజు సాయంకాలం 4—30 గంటలకు టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు పెట్టదలచుకొనువారు నిబంధనల్ చెప్పించి టెండరు పెట్టవలెను. ఎక్కువ వివరములు ఆఫీసు పని చేయు రోజులలో తెలిసికొనవలెను.

(1) లక్ష్మీ మ్యాచిలు ఫ్యాక్టరీ కు మరకరా కాగ్నిక కు యు పరకు మెటల్ రోడ్డు వేయుట. రు. 2500 — స్టిమేటు మొత్తం

(సం) కె. చెన్నయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పరిధి గ్రామ పంచాయితీ.

వెల్లమెంట్రుకలుండవు

వెంట్రుకలు మాయ మగును. కనీ "మా కెమికల్" అయిన్‌మెంట్ వెంటనే అయితే తెల్లని వెంట్రుకలను నల్లగా మార్చును. మరియు నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ అయింట్ మెంటు శక్తి, సంవత్సరాలు నిల్వగా వుండును. లాభంపొందినవారు 1000 పైగా మారుమూలవారు. లాభం పొందు టకు వారు. ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రదాన వైద్యులు
అర్ శంకరనారాయణన్, B.A.BL



ప్రసిద్ధ సిద్ధ వైద్యులు చర్మ వ్యాధులు నిపుణులు క్రింది కేంద్రములకు వస్తున్నారు రాబోవు రోజుల్లో వచ్చుటకు చియుము. సవాయి దగ్గర వ్యాధులుగలవారు ఏరిని సంప్రదించి బాధపడుట పుచ్చుకొనండి. 15-9-65 సంబాలా: ఆదివి శ్రీబ్రిష్ణ భవన్, స్టేషన్‌రోడ్; 16, 17 సెప్టెంబర్: బెజవాడ: మోదకరన్ కేస్, కిషోరాలంచాక్; 18-9-65 నుండి విశాఖపట్నం: ఇందిరాభవన్; 19-9-65 తాడేపల్లిగూడెం: ఆనందభవన్, ఇ. ఇ. స్టేషన్ వద్ద.

ANANDA VAIDYASALAI,
PALNI (S.I.)

టెలిఫోన్ చందాదార్లకు హెచ్చరిక!

1965 సెప్టెంబరునుండి టెలిఫోన్ బిల్లులు చెల్లించవలసిన తేదీ నోటీసులుగాని లేక ప్రామిసరీనోట్లు రిమైండర్లుగాని పోస్టు & టెలిగ్రాఫ్ డిపార్టుమెంటువారు పంపరు.

ఈ బిల్లులన్నియు బిల్లు మీద గుర్తించబడిన తేదీనుండి 15 దినములలోగా చెల్లించవలెను. ఆ విధముగా చెల్లించుటలు, నోటీసు యివ్వకుండానే టెలిఫోన్ కనెక్షన్ తొలగింపబడును.

సకాలంలో బిల్లులుచెల్లించి, చక్కగా సేవచేయ సహకరించండి

DA-6(320)/65

దొమ్మర సంధ్యాల పంచాయితీ - టెండరు నోటీసు

తే. 25—9—65 తేదీ సాయంత్రము 3 గంటలకు కమతపర్చి దొమ్మర సంధ్యాల గ్రామ పంచాయితీ ఆఫీసునందు ఈ దిగువ నమోదుపరచిన పనులు చెయుటకు సీల్డు టెండర్లు తీసికొనబడి ఎదేరోజు సాయంత్రము 3—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. సిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్రమ నెం.	వివరము	ఎస్టిమేటు మొత్తం రు.	చెల్లించవలసిన ధరావత్తు రు.
1.	రామస్వామి దేవాలయము నుండి 5వ వార్డు వరకు రాళ్ళు పోయుట	1280	65
2.	టెండరు పద్ధతిలో స్ట్రీట్‌లైట్లు అమర్చుట	1770	90

దొమ్మర సంధ్యాల 10—9—65

వంకం వెంకటకొండయ్య,
సర్పంచ్, గ్రామపంచాయితీ.

శస్త్రచికిత్స అక్కర్లేకుండా బాధాకరమైన మొలలను కొత్తవిధానంగా అణచివేయును-దురదను పోగొట్టును

బాధను నివారించును

న్యూయార్క్ (N.Y. స్పెషల్):— విజ్ఞాన శాస్త్రీయంగా కొత్తనివారక పద్ధతిని ప్రదర్శనంగా కనిపెట్టబడింది. అరిమొలలను అణచివేసి, దురదను పోగొట్టి, శీఘ్రసంతర్పణములో తప్ప శస్త్ర చికిత్స అక్కర్లేకుండా తాలను నివారించే ఆశ్చర్యకరమైన శక్తి గలది.

ఒకటి లేదా రెండు మరియు తీవ్రమైన మూలవ్యాధులందు చాలా అద్భుతంగా అసాధ్యమైన శమనం కలిగే సూచనలు కనిపించింది. పరిశోధనవల్ల తాత్కాలిక హానికరమైన కమతరపిన సంస్థ కనిపెట్టిన కొత్తశమనకరమైన పదార్థం (బయోడైన్*) మహిమయే.

ఈ కొత్త శమనకరమైన పదార్థం, ప్రివిలేజ్ హెచ్ అనే పేరుగల అయింట్‌మెంటు రూపంలో లభించుచున్నది. హెచ్ పేరు నిన్నహా(అప్లికేటర్) ప్రివిలేజ్ హెచ్ అయింట్‌మెంటు ఆగగలదు. అన్ని ప్రముఖ మందుల షాపులయందును లభించుచున్నది.

ఇరువైపులవైన నొప్పి, ఎన్నాళ్లిక్స్ లేక ఎన్నింటిలోను దీనిమోగం లేకుండానే కలిగింది. లోతుగ ప్రసిద్ధమయిన పరిశోధన సంస్థ కనిపెట్టిన కొత్తశమనకరమైన పదార్థం (బయోడైన్*) మహిమయే.

మూలవ్యాధిని గురించిన వివరములు తెలిసే ఎన్నో పుస్తకం ఒక ఉచిత ప్రతికోసం వ్రాయండి. డివిస్ట్‌మెంట్:— 48. ఫ్రాన్సిస్ అండ్ కంపెనీ లిమిటెడ్. పోస్టుబాక్స్ నం. 078. బొంబాయి-1. ఇ.ఆర్.

CMPH-1 TL



హృదయమీరని ప్రజాసమూహం

ఎల్లోసలుస్తు వనేకవాలుకు (మేకులకు) దుర్భావారిలస్వరాలం మనిషి మనలకొసం ప్రదాయాలుగలిగి

"ఆత్మరక్షణకు సమే పాక్‌తో పోరాటం"

బి.బి.సి. ఇంటర్వ్యూలో శాస్త్రి స్పష్టీకరణ

లండన్, సెప్టెంబరు 14:

భారత దేశం నేడు ఆత్మరక్షణ కోసమే పోరాడుతున్నదని, పాకిస్తాన్ ప్రజలతో భారత ప్రజలకు ఎలాంటి తగవూ లేదని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి స్పష్టం చేశారు

'కాశ్మీర్లలో యుద్ధం' అనే అంశంపై బి. బి. సి. జరిపిన టెలివిజన్ ఇంటర్వ్యూలో శ్రీ శాస్త్రి మాట్లాడుతూ పై విధంగా అన్నారు. బి. బి. సి. ఆ ఇంటర్వ్యూ కార్యక్రమాన్ని నిన్న ప్రసారం చేసింది. భారత్, పాకిస్తాన్ వివాదంలో భారతదేశం అక్కడ నిర్వహించ వలసిందిగా శ్రీ శాస్త్రిని బి. బి. సి. ప్రతినిధి కోరారు.

యుద్ధ విరమణ శ్రేణిని ఉల్లంఘించి కాశ్మీర్‌లోనికి వేలాది అతిక్రమణదారులను పంపడం ద్వారా పాకిస్తాన్ ఆగస్టు అయిదవ తేదీన భారత్‌పై దాడి చేసినదని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఆరంభ దశలో జరిగిన ఈ దురాక్రమణకు తోడుగా, సెప్టెంబర్ ఒకటవ తేదీన టాంకులతోను, తదితర భారీ ఆయుధ సామగ్రితోను పాకిస్తాన్ భారత భూభాగంపై పెద్ద యెత్తున దాడి చేసినదని ఆయన తెలిపారు.

"ఈ దురాక్రమణను సమర్థవంతంగా ఎదుర్కొన వలసి ఉంది. పాకిస్తాన్ ఇక ముందు దాడులు చేయబోదన్న నమ్మకం మాకు కలగాలి.

"పాకిస్తాన్, భారత దేశంతో యుద్ధంలో వున్నదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. అందుచేత ఇప్పటి పరిస్థితిని మేము కృతనిశ్చయంతో ఎదుర్కొంటున్నాము.

"అయితే మేము ఏ విధమైన యుద్ధాన్ని ప్రకటించలేదు. పాకిస్తాన్ ప్రజలతో భారతీయులకు ఎలాంటి తగవూలేదు. వారు శాంతియుతంగా, సౌభాగ్య వంతంగా జీవించ లని మేము కోరుకుంటున్నాము." అని ఆయన అన్నారు.

లాహోర్ రంగంలో భారత్ సేనలు పురోగమించిన దృష్ట్యా భారత దేశపు "సైనిక లక్ష్యాలను వివరించ గలరా" అని అడుగగా ప్రధాని సమాధానమిస్తూ ఇలా చెప్పారు.

"పోరాటాన్ని విస్తరింప జేయాలని మేము వాంఛించడంలేదు. పోరాట స్థితి విస్తరింప జేయాలనేది పాకిస్తాన్ విధానం. అది ఆ విధానాన్ని అనుసరించే ధోరణిని అడ్డి పరిణామాలు అధారపడి ఉంటాయి. దేశ భద్రతకు భారత తన భూభాగాన్ని రక్షించుకొంటుంది. ఎలాంటి సవాలునైన

"పాకిస్తాన్ తన సేనలను ఉపసంహరించుకొనేంతవరకు, భారతదేశం తన శక్తి సామర్థ్యాలను అన్నింటిని వినియోగించి తన స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకొనగలదు.

"దేశంలోని రాష్ట్రాలలో ప్రతి ఒక్కటీ భారత్‌కు ఎంత ముఖ్యమో, కాశ్మీర్ కూడా దానికి అంత ముఖ్యమైనదే. పాకిస్తాన్ గత 18 సంవత్సరాలలోను మూడుసార్లు భారత్‌పై దాడి జరిపింది ఇందులో రెండు దాడులు— కాశ్మీర్‌లోను, ఒకదాడి కచ్‌లోను జరిగాయి. ఈ దాడులను శాశ్వతంగా అరికట్టాలి."

భారత్ సైనిక లక్ష్యాలు ఏమిటని ప్రశ్నించగా, యుద్ధాన్ని విస్తరింప చేయాలన్న కాంక్ష తమకు లేదని శ్రీ శాస్త్రి చెప్పారు.

యుద్ధ విరమణ ఏర్పాటయిన పక్షంలో యథాపూర్వ స్థితిని, అంటే కాశ్మీర్‌లోని పాతయుద్ధ విరమణ శ్రేణిని, అమోదించడానికి భారత్ సిద్ధంగా ఉన్నదా అని అడుగగా "యథా పూర్వ స్థితి" అంటే మీ భావమేమిటో నాకు తెలియదని ఆయన జవాబిచ్చారు.

"మేము కోరేది ఒక్కటే. పాకిస్తాన్ మా భూభాగంలోని తమ సైనికులను, సాయుధ సిబ్బందిని, వారు యూనిఫారంలో ఉన్నా లేక పోయినా— ఉపసంహరించుకొనాలి. ప్రస్తుత పరిస్థితి తిరిగి ఏర్పడడానికి అవకాశం లేదనే నమ్మకం కూడా మాకు కలగాలి." అని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ కనుక ఆ విధంగా చేసినట్లయితే భారత్‌దేశం యథాపూర్వ స్థితికి ఉపసంహరించుకొనగలదా అని అడుగగా సమస్యను వివిధ అంశాలుగా విడగొట్టితే తాను జవాబివ్వజాలనని, మొత్తం సమస్య నంతటిని ఒకటిగా తీసుకొని పరిశీలించ వలసి ఉందని ఆయన తెలిపారు.

"ఈ పోరాటంవల్ల ఉభయ దేశాలలోని ప్రజలకు ఇబ్బందులు కలుగక మానవు. సాయుధ పోరాటమనేది మా శాంతి, సహజీవనం, మైత్రీ సిద్ధాంతాలకు విరుద్ధం. కాని వీటన్నింటికంటే దేశ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణ చాలా ముఖ్యమైనది. మా శాయశక్తులా వాటిని రక్షించుకొనవలసి ఉంది." అని శ్రీ శాస్త్రి ఆ ఇంటర్వ్యూను ముగించారు.

వాషింగ్టన్, సెప్టెంబర్ 14 : భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడొక రేడియో ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ, ఐక్యరాజ్యసమితి చేస్తున్న కృషి భారత్—పాకిస్తాన్ వివాదం పరిష్కారానికి దారి తీయగలిగినట్లయితే తమ దేశం హర్షించగలదని అన్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor : S. Sambhu Prasad Phone: Vijayawada 3667, 660

భారత్ పాకులు పోరుమానాలి

రష్యా మళ్లీ విజ్ఞప్తి

మాస్కో, సెప్టెంబర్ 13

భారత్ పాకిస్తాన్‌లు యుద్ధం నిలుపు చేయాలని ఆ రెండు దేశాలకు మరోసారి కొత్త విజ్ఞప్తి చేసినట్లు 'టాస్' ప్రకటించింది

ఈ 'విజ్ఞప్తి'ని ఆదేశానుసారంగా విడుదల చేస్తున్న సోవియట్ వార్తాసంస్థ టాస్ "సోవియట్ ప్రభుత్వం పరిస్థితుల పరిణామాలపట్ల చాలా ఆదుర్దా చెందుతున్నది" అని పేర్కొన్నది.

ఆ విజ్ఞప్తిలో యిలా వుంది. : "భారత్, పాక్ సరిహద్దులలో 'శాంతి' విజయవంతంగా నెలకొనాలి" అని రష్యా ఆశించింది.

సోవియట్ యూనియన్ యీ సందర్భంలో అన్నిదేశాలకు, "భారత్, పాక్‌ల మధ్యయీ సంఘర్షణను నిలుపుచేయు చేయబడు రక్తపాతం అపమని" కోరినట్లు టాస్ వెల్లడించింది. మరొకసారి "ఇష్టపడితే 'ఆన సలుకుబడిని' వినియోగించి కూడా రష్యా సిద్ధమే నని భారత్ పాకిస్తాన్‌లకు తెలియజేసింది.

—:o:—

అల్లీ దారా మధ్యవర్తిత్వం

బ్రిటిష్ పత్రికల సూచన

లండన్, సెప్టెంబర్ 13—కాశ్మీర్‌లో యుద్ధాన్ని విరమించేటట్లు, భారత్—పాకిస్తాన్ లను ముఖాముఖి చర్చలకు ఆంగీకరింపజేయడానికి అల్లీ దారా ప్రయత్నించాలని లండన్ బ్రిటిష్ పత్రికలు వ్రాసినవి. ముఖ్యంగా టైమ్స్, డెయిలీ టెలిగ్రాఫ్, న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికలు ఈ మాటను ప్రముఖంగా ప్రచారం చేస్తున్నవి.

—:o:—

సమిష్ కృషిని దెబ్బ తీసే చర్యలు తగవు

టర్కీ, ఇరాన్‌లకు బ్రిటన్ స్పష్టీకరణ

లండన్, సెప్టెంబరు 13 : భారత—పాకిస్తాన్ దేశాల పోరాటానికి సంబంధించి, సమితి జరుపుతున్న శాంతిసాధనకృషికి అంతరాయం కలిగించే చర్యలు వేటిని తీసుకోరాదని టర్కీ, ఇరాన్ దేశాలను బ్రిటన్ కోరినట్లు నేడు ఇక్కడ అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

సెంటో ఆధ్వర్యాన పాకిస్తాన్‌కు ఎలాంటి సైనిక సహాయం అందజేయరాదని, ముమ్మరం ఉత్తరాదినుంచి జరిగే దురాక్రమణను ఎదుర్కొనేందుకు మాత్రమే ఈ కూటమి ఏర్పాటైందని, సెంటోలో సభ్యత్వంకల సైనికదేశాలకు బ్రిటన్ స్పష్టం చేసింది.

పాక్ సైనికబలం పటాపంచలు

పశ్చిమ రాజ్యాల సైనిక నిపుణుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14—కాశ్మీర్‌లో భారత్—పాకిస్తాన్ పోరాటాన్ని గమనిస్తున్న పశ్చిమ రాజ్యాల నిపుణులు, ఏనే రెండు నెలలు లోపలనే పాకిస్తాన్ వైమానిక యుద్ధంలో భారత్ గట్టి దెబ్బలు తీయడం జరిగితే, పాకిస్తాన్‌కు సైనికపరంగా తత్తరపాటు తప్పదని అంటున్నారు.

పాకిస్తాన్‌కు మొత్తం 105 విమానాలు వున్నాయి. వీటిలో ఆరు రకాల విమానాలు. ఎఫ్—104 జెట్‌లు, సూపర్ సబ్—సోనిక్ ఫైటర్లు, కాక బి—57 రకం బాంబర్లు కూడా వున్నాయి. వీటిలో దాదాపు అయిదవ వంతులు భారత సైనికుల ధ్వంసంచేశారు. మిగిలివున్న బలంద్వారా యుద్ధాన్ని, తూర్పు రంగంలో కూడా (అస్సాం—బెంగాల్) యుద్ధ విస్తరణకు పాకిస్తాన్ ప్రయత్నించడం సాహసంతో కూడిన చర్య అని కూడా ఈ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇక భూమిమీద, వచ్చే వారాలలో భారత్ దళాలు గట్టిగా ప్రతిఘటించినప్పుడు, పాకిస్తాన్‌కు గల శకట బలంలో ప్రధాన భాగం నిర్వీర్యం కాగలదని, అప్పుడుకాని శాంతి సమాలోచనలకు పాకిస్తాన్ సిద్ధపడదని కూడా పశ్చిమ రాజ్యాల నిపుణులు అంటున్నారు. యుద్ధ విస్తరణను వాంఛించని భారత్‌కూడా, ఈ పరిణామాన్ని వాంఛిస్తున్నది. అందువల్లనే శత్రువుకు చెందిన కీలక సైనిక స్థావరాల మీద గట్టి దెబ్బలు తీసిన తర్వాత భారత సైన్యాలు వెనక్కు తిరగవచ్చునని అంటున్నారు.

ఇంతవరకు భారత్ సైన్యాధికారులు శత్రువుపై దెబ్బతీసే వ్యూహాన్ని అనుసరించారు. శత్రువు సైనికబలాన్ని పూర్తిగా రంగంలోకి రప్పించి, సుదీర్ఘ పోరాటంలో దానిని శక్తిహీనం చేయడం ఈ వ్యూహంలో ప్రధానాంశం. ఇందులో భారత్ సైన్యాధికారులు పూర్తిగా విజయం పొందారని పశ్చిమ రాజ్యాల సైనిక నిపుణులు అంగీకరిస్తున్నారు.

భారత్—పాక్ సైనిక సంఘర్షణలో పటాన్ టాంకులు, సాబ్రి జెట్ విమానాలు భారత్ సైనికుల చేతిలో దారుణంగా దెబ్బతినిపోవడంతో, వైమానిక, భూతల యుద్ధ వ్యూహాలకు సంబంధించిన కొన్ని మార్పులు తప్పనిసరి అని సోవియట్ రష్యా, పశ్చిమ రాజ్యాల సైనిక నిపుణులు చెబుతున్నారు.

ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత పటాన్ టాంకును అమెరికా తయారుచేసింది. భూతల యుద్ధంలో దానికి జగత్ప్రసిద్ధి వచ్చింది. దానిద్వారా జయం సులభం అన్న భావం ఇంతవరకూ వుంది. బజూకా అనే శతఘ్నితో దగ్గరనుంచి కాలిస్తేకాని ఈ టాంకు ధ్వంసంకాదు. కాని భారత జవానులు ఇప్పుడు షెర్మెన్‌లతో వీనిని ధ్వంసం చేయగలిగారు. అలాగే పటాన్ టాంకులు యుద్ధరంగంలో వీరవిహారం చేయగలవని, వానికి ఎదురు నిల్వడం కష్టమని సైనికంగా ప్రతీతి. కాని ఇది కేవలం పేరుకు మాత్రమే నని భారత సైనికులు ఇప్పుడు ఋజువుచేశారు.

అలాగే అమెరికనులు నిర్మించిన ఎఫ్—86 సాబ్రి, ఎఫ్—104 స్టార్—ఫైటర్ విమానాలు సులభంగా భారత్ వైమానికులు వినియోగించిన గ్నాట్, హంటర్ రకం విమానాల ద్వారా ధ్వంసం కావడం అమెరికనులకు ఆశ్చర్యం కలిగించింది. ఈ రెండు రకాల విమానాల మధ్య వ్యత్యాసం పాత తుపాకికి—ఆధునిక రైఫిల్‌కు వున్నంతగా వుంది.

అయితే తమ టాంకులను జెట్ విమానాలను పాకిస్తానీలు సమర్థంగా వినియోగించలేకపోయారని అమెరికా నిపుణులు అంటున్నారు.

తమ "మిగ్" విమానాలు భారత్ గ్నాట్, హంటర్ విమానాల కంటె పటిష్టంగా అమెరికా విమానాలపై దెబ్బతీయగలవని సోవియట్ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

చేయి తెగినా బాధకలగని విజయోత్సాహం

లాహోర్ రంగం నుంచి, సెప్టెంబర్ 14:—జీరా బాదానాక్ ప్రాంతంలో మన సైనికులు పాకిస్తాన్ సైనికులను ప్రేల్చివేసి, ఒక చేయి పోగొట్టుకుని కూడా సంతోషంతో గంతులు వేసిన ఉదంతం తెలియ వచ్చింది.

లాహోర్ రంగంలో భారత్—పాకిస్తాన్‌ల మధ్య జరిగిన ఒక పోరాటంలో నాయక్ మొహిందర్‌సింగ్ అనే భారతీయ సైనికుడు, శత్రుటాంకు అగ్ని వర్షాన్ని కురిపిస్తూ తన వైపుకు రావడం చూశాడు. మొహిందర్ సింగ్ కష్టపడి ఎలాగో ఆ టాంకు వెనుక భాగానికి చేరుకొని, టాంకు పైకి ఎక్కి, టాంకులోపలిభాగంలోకి చేతిబాంబును విసిరాడు. తత్ఫలితంగా టాంకు ప్రేలిపోవడం, సింగ్ చేయి తెగిపోవడం ఒకేసారి జరిగింది. తెగిపోయిన చేతి నుంచి రక్తం కాలువలు కడుతున్నప్పటికి సింగ్ లెక్క చేయక, శత్రు టాంకును విధ్వంసం చేయగలిగినందుకు ఆనందంతో గంతులు వేశాడు.

భారత్, పాకిస్తాన్‌లకు అమెరికా ఆర్థిక సహాయం కొనసాగింపు

వాషింగ్టన్, సెప్టెంబర్ 14 : 1964—65 ఆర్థిక సంవత్సరంలో కుదుర్చుకున్న ఒప్పందాల క్రింద అమెరికా ఇప్పటికీ భారత్, పాకిస్తాన్‌లకు ఆర్థిక సహాయం చేస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియ జేశారు.

ఆ సహాయాన్ని నిలిపివేసే ఉద్దేశం ఉన్నట్టు తనకు తెలియదని, అయితే భవిష్యత్తులో ఏమి జరుగ గలదో తాను చెప్ప జాలనని ఆయన అన్నారు.

ప్రపంచ బ్యాంకి ఆధ్వర్యాన సెప్టెంబర్ 23వ తేదీన పాకిస్తాన్ ఆర్థిక సహాయ సంస్థ సమావేశాన్ని ఏర్పాటు చేసే సంకల్పంలో తనకు తెలిసినంత వరకు ఎలాంటి మార్పు లేదని ఆయన చెప్పారు.

కాని ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎంత వరకు వాంఛనీయమన్న విషయాన్ని అమెరికా యిప్పుడు, పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్‌లో ప్రమాద ప్రాంతాలలో ఉన్న 1800 మంది అమెరికన్లను సురక్షిత ప్రాంతాలకు చేర్చే విషయమై పాక్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపై చర్చ జరగాలని లోక్‌సభలో కమ్యూనిస్టు వర్గానికి చెందిన కొందరు సభ్యులు కోరారు.

పాక్ రేడియో అసత్య ప్రచారం

నేపాల్ ఖండన

ఖట్మాండూ, సెప్టెంబర్ 13 : నేపాల్‌ను గురించి పాకిస్తాన్ రేడియో అసత్య వార్తల ప్రచారం కొనసాగిస్తున్నందుకు ఇక్కడ అధికార వర్గాల వారు విచారం వెలిబుచ్చారు. ఈ వార్తలు ఇక్కడ అధికార యుతంగా ఖండించ బడినవి.

పాకిస్తాన్ యుద్ధంలో గూర్ఖాలను ఉపయోగించ వద్దని భారత్‌ను కోరినట్టు నిన్న పాకిస్తాన్ పేర్కొన్న వార్త సత్యవిదూరమని విదేశాంగ కార్యాలయం ప్రతినిధి చెప్పారు. అయినా పాకిస్తాన్ రేడియో ఇంకా ఈ ప్రచారాన్ని కొనసాగిస్తునే ఉన్నది.

—:o:—

భారత్‌కు భూటాన్ మద్దతు

గాంగ్‌టాక్, సెప్టెంబరు 13: పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనటంలో భారత్‌కు కావలసిన సహాయం యివ్వగలమని, భూటాన్ రాజు జిగ్మీదోర్జీవాంగ్‌చుక్ నేడు ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి తెలియ జేశారు.

జకర్తాలో భారత సమాచార కేంద్రంపై అల్లరిమూక దాడి

అధికారుల భద్రతకు పోలీసులు హామీ ఇవ్వలేని పరిస్థితి

జకర్తా, సెప్టెంబర్ 13 :

భారత సమాచార కార్యాలయంపై దుండగులు దాడి జరిపి ఎల్లాలను, ఫైళ్ళను చిందరవందర చేసిపారవేసినట్లు భారత రాయబార కార్యాలయం అధికారులు కనుగొన్నారు

భారత రాయబార కార్యాలయానికి మైలు దూరంలో గల చిన్న భవనంలో వున్న ఈ సమాచార కేంద్రాన్ని గురువారంనాడు ఇండోనేసియన్ యువకులు స్వాధీన పరచుకున్నారు.

అప్పటినుంచి తమ భద్రతకు హామీ ఇవ్వని కారణంగా ఆ కార్యాలయంలోకి భారతీయ అధికారు లెవ్వరు వెళ్లలేదు.

నేడు భారతీయ అధికారులు సమాచార కేంద్రం భవనంలోకి ప్రవేశించినప్పుడు పత్రాలు, ఫైళ్లు చిందర వందరగా పడివుండడాన్ని చూశారు. "స్టీల్‌సేఫ్" బాక్సులు తెరవడానికి విఫలయత్నం జరిగినట్టు కూడా కనుగొన్నారు.

గురువారంనాడు భారత రాయబార కార్యాలయంపై దాడి జరిగినప్పుడే ఈ భారత సమాచార కేంద్రంపై దాడి జరిపి, భవనంపై కప్పుద్వారా దుండగులు లోపలికి ప్రవేశించినట్లు తాము విశ్వసిస్తున్నామని అధికారులు చెప్పారు.

భవనంలో ఎన్నివు లేవీ పోనంయన ఇది దొంగతనం చర్యగా భావించ వీలు లేదని వారు చెప్పారు.

కొద్ది నిమిషాలు మాత్రం ఈ భవనంలో వున్న అనంతరం, ఎవరూ లోనికి రాకూడదని ఉత్తర్వు వచ్చినట్టు పోలీసులు చెప్పిన మీదట భారతీయ అధికారులు భవనం విడిచివెళ్లారు.

నేడు ఎనిమిది వందల మంది ప్రదర్శకులు తూర్పుజావాలోని సురాబయలోని అమెరికన్ రాయబార కార్యాలయంవద్ద అమెరికన్ పతాకాన్ని లాగి వేశారు.

దేశంలో అమెరికన్ సంస్థలన్నింటిని స్వాధీనం చేసుకోవాలని, అమెరికన్లందరిని వారి స్వదేశం పంపివేయాలని ఈ ప్రదర్శకులు ఇండోనేసియా ప్రభుత్వాన్ని కోరినట్టు అసోసియేటెడ్ ప్రెస్ వర్గాలవారు చెప్పారు.

జకర్తాలో ఎయిర్ ఇండియా కార్యాలయంపై దాడి

జకర్తాలోని ఎయిర్ ఇండియా కార్యాలయంపై నేడు ఇండోనేసియన్ మూక దాడి జరిపినట్టు ఇక్కడకు అందిన వార్తల్లో తెలుస్తున్నది.

ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని, ఎయిర్—ఇండియా కార్యాలయంలో నిబ్బరంగా వున్నారని ఈ వార్త తెలిపింది.

—:o:—

పౌరరక్షణ చర్యలతో ముందుకు పోండి

స్వతంత్ర పార్టీ సభ్యులకు శ్రీ మసానీ విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబర్ 13 : పౌర రక్షణ చర్యలను పటిష్టం చేయడంలో పౌరరక్షణ అధికారులకు తోడ్పడ వలసిందిగా స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసానీ నేడు తన పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

న్యూఢిల్లీలోని పౌర కేంద్ర మండలిచే నెలకొల్పబడిన కాశ్మీర్ సంఘంలో కూడా సభ్యుడైన శ్రీ మసానీ ఒక ప్రకటన చేస్తూ, తన పార్టీ పాకిస్తాన్ దురాక్రమణ దారులను ప్రతిఘటించడంలో భారత్ ప్రభుత్వానికి, సైనికులకు అండగా నిలువగలదన్నారు.

భారతీయ మహిళ జాతీయ సమన్వయ అధ్యక్షురాలు శ్రీమతి కపిలా ఖండవాలా ప్రధాని శాస్త్రికి ఒక లేఖ వ్రాస్తూ, దేశ రక్షణ కృషికి మహిళల హృదయ పూర్వకమైన తోడ్పాటును వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—పాకిస్తాన్ దురాక్రమణదారుపై సాహసోపేతమైన చర్య తీసుకున్నందుకు, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న తన నిర్ణయాన్ని పునరుద్ఘాటించినందుకు భారత ప్రభుత్వానికి పార్లమెంటులోని 13 మంది క్రైస్తవ సభ్యులు అభినందనలు తెలిపారు.

దెబ్బతిన్నా వెన్ను చూపని వీరయోధుడు

అంబాలా, సెప్టెంబర్ 14 : సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన జౌరియన్‌ను పునర్ఆక్రమించు కొనడానికి జరిగిన పోరులో భారత సైన్యానికి చెందిన ఒక కెప్టెన్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడి తొడలో శత్రు తుపాకిగుళ్ళు చొచ్చుకొని పోయాయి. శత్రువుల అగ్నివర్షం వల్ల అతడి ముఖం అంతా కూడా గీసుకొని పోయింది. అయినప్పటికీ ఆ అధికారి ధైర్యాన్ని కోల్పోలేదు.

రక్షణ శిబిరంలో తనను చూడడానికి వచ్చిన తండ్రితో ఆలధికారి మాట్లాడుతూ "చూశారా నా వీపుకు ఇంకా ఒక్క బుల్లెట్ కూడా తగలలేదు." అని అన్నాడు.

"పంజాబ్ వీరుల సంప్రదాయాలను కాపాడావు" అంటూ ఆ అధికారి తండ్రి ప్రశంసించాడు. ఆ అధికారి సోదరులు ఇద్దరు కూడా సైన్యంలో పని చేస్తున్నారు. తండ్రి రైల్వే పోలీసు విభాగంలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నారు.

పాక్‌ను దురాక్రమణ దారుగా పేర్కొనాలి

థాంట్‌కు 18 మంది ముస్లిం నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—ప్రస్తుత సంఘర్షణలో పాకిస్తాన్‌ను దురాక్రమణ దారుగా పేర్కొని, కాశ్మీర్‌లో అది ఆక్రమించుకున్న ప్రాంతాలు భారీ చేసేటట్లు ఎల్లడి చేయగలని సమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంట్‌ను 18 మంది ప్రముఖ ముస్లిం నాయకులు కోరారు.

ఆసియాలో సుస్థిర శాంతి సాధనకు ఇదొక్కటే మార్గమని వీరొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

థాంట్ శాంతి సాధన కృషిని వారు అభినందిస్తూ, ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు సామ్రాజ్య విస్తరణ కాంక్ష లేదని, పాకిస్తాన్ కాశ్మీర్‌కు సాయుధ దుండగులను పంపినందువల్లనే, తన ప్రాదేశిక సమగ్రత పరిరక్షణకు దురాక్రమణదారుతో భారత్ పోరాడవలసి వచ్చిందని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో జమాయత్‌ఉల్ ఉలేమా అధ్యక్ష, కార్యదర్శులు మఫ్తి అటిక్వార్ రహిమాన్, మౌలానామసూద్ అహమద్ సిద్దిఖ్వీలు, ప్రొఫెసర్ ఎ. ఎ. బరాకతి, అఖిలభారత సున్నీ కౌన్సిల్ కార్యదర్శి మౌలానా సయ్యద్ అసిఫ్ నసీమ్ ప్రభృతులు కలరు.

ఆదోని మునిసిపాలిటీ

ఈ క్రింది ఉద్యోగములకు 25—9—65 తేదీలోగా తగిన అర్హతలు గలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. తెలుగు పండితులు : II గ్రేడ్, వోరియంట్ స్కైటైల్ మరియు పండిట్ ట్రెయినింగ్. 2. కమ్యునియల్ ఇన్‌స్ట్రక్టర్: షార్టుహాండ్ & టైప్‌రైటింగ్ హైయ్యర్ గ్రేడ్ మరియు టి. టి. సి., 3. డ్రాయింగ్ మాస్టర్ : డ్రాయింగులో హైయ్యర్ గ్రేడ్ మరియు టి. టి. సి. జీతము స్కేళ్లు : గవర్నమెంటుజీతము స్కేళ్ల ప్రకారము యివ్వబడును.

ఎస్ పి రంగనాయకులు,
శక్రటరీ, ఆదోని. కర్నూలుజిల్లా.

క్రొత్త మర్ఫీ సూపర్‌టోన్ 8 బ్యాండ్లు మోడెల్ టిఎ 0926



మెయిన్సు టేబుల్ మోడెల్ టిఎ 0926
ఆర్‌పేజ్ • 8 బ్యాండ్ • 7 వాల్వ్స్ (11 ఫంక్షన్స్) • హార్మోనిక్ సమానుకు • రెండు లౌడ్ స్పీకర్లు • మూడు ఏరియల్ సాకెట్లు బ్యాలాన్సుతో టోన్ కంట్రోల్, పికప్, టైప్ స్పీకరు మరియు టేప్ రికార్డరులకు సాకెట్లు, వాల్‌నట్ క్యాబినెట్
రు. 668.30 ఎక్సయిజ్ సుంకముతో మాత్రమే కలిసి
అమ్మకపు పన్ను మరియు యితర స్థానిక పన్నులు అదనము
భారత దేశమంతటాధర (మహారాష్ట్ర తప్ప)

murphy radio
మర్ఫీ రేడియో మీ గృహానికి అందాన్నిస్తుంది!
NAS 5310



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ సబ్బుతో ఆనందంగా స్నానం చేయండి! మీరు ఉల్లాసంగాను పరిశుభ్రంగాను మరియు ఆరోగ్యంగాను హాయిగాను వుంటారు. మీకు కలిగే అత్యంత ఉత్సాహంవల్ల లైఫ్‌బాయ్‌తో ఉత్తమమైన సబ్బులో వుండవలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు...

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి
LINTAS.L. 50-80 TL

ఎదిగే కురుపులా? కండరముల నొప్పా? వాపుతో బాధా?
నొప్పినుండి త్వరితమైన ఉపశమనము పొందుటకు
జాన్సన్స్* బెల్లాడొనా ప్లాస్టరు వాడండి!

జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరు ఉపయోగించుటకు తయారుగా ఉంటుంది. దానిని వాడుట ఎంతో సులభము. దానిని వేడిచేయనక్కరలేదు లేక గుడ్డమీద పట్టించనక్కరలేదు. దానిని అంటించుటకు మీకు ప్రత్యేకమైన నైపుణ్యముగాని అర్హతలుగాని అక్కరలేవు. దాని రక్షణకైయున్న ప్లాస్టిక్ కవరును తీసి ప్లాస్టరును బాధగల దేహ భాగముమీద వేస్తే సరిపోతుంది. ప్లాస్టరు మీదనున్న రంధ్రముల వలన ప్లాస్టరు వేయబడిన దేహ భాగమునకు గాలి తగిలి ఎక్కువ సౌఖ్యముగా ఉంటుంది.

* ట్రేడ్‌మార్కు.

ఎల్లప్పుడూ జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరును అందుబాటులో పెట్టుకోండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
30, ఫోర్బెట్ స్ట్రీట్, బొంబాయి-28